ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
ఆదివారం 10, మార్చి 2024 16 పేజీలు




8వ పేజీలో...

## కమనీయం.. రమణీయం..

- వైభవోపేతంగా శివపార్వతుల కల్యాణం
- కనులారా చూసి తరించిన భక్తజనం
- జాగరణతో తరించి పులకించిన జిల్లా ప్రజలు




# ఆశల.. పల్లకీలో..

### భద్రాద్రి భవితవ్యం కోసం ఎదురుచూపులు

ప్రభాతవార్త, భద్రాచలం : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సీఎం హోదాలో తొలిసారిగా భద్రాచలం వస్తున్న నేపథ్యంలో అందరి దృష్టి భద్రాచలం భవితవ్యంపై నెలకొంది. సీఎం హామీలపై స్థానికులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో అధికారులు అలెర్ట్ అయ్యారు. సీఎం భద్రాద్రి రాముడిని దర్శించుకున్న అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో అధికారులతో భేటీ కానున్నారు. అంతేకాకుండా ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో సమావేశం కానున్నారు. భద్రాద్రి పర్యటన సందర్భంగా సీఎం నోట ఏ మంచి మాట వస్తుందోనని సర్వత్రా ఆశల పల్లకీలో ఊరేగుతున్నారు. సుందర భద్రాద్రికి తప్పకుండా సీఎం రేవంత్ గ్రీన్ సిగ్నల్ ఇస్తారన్న ప్రచారం ఉంది.

2వ పేజీలో...

- రేపే భద్రాద్రికి సీఎం రేవంత్ రాక
- భద్రాద్రి రాములోరి దర్శనం
- అధికారులతో ప్రత్యేక భేటీ
- సీఎం నోట ఏ మంచి మాటనో ..?
- సీఎం పర్యటనపై అధికారులు కసరత్తులు



# పెట్టుబడి సాయం అందేదెన్నడో?

**రైతులకు ఎన్నికల కోడ్ భయం!!**



16 లో..

దమ్మపేట, ప్రభాతవార్త : రైతు బంధు డబ్బులకోసం అన్నదాతలకు ఎదురు చూపులు తప్పడం లేదు. ఇప్పటి వరకు కొందరికి మాత్రమే పెట్టుబడి సాయం అందడం మిగతా వారికి అందక పోవడంతో రైతులు తీవ్ర నిరాశలో ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎన్నికలను ప్రభావితం చేసే అవకాశం ఉన్నందున ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రైతుబంధు పెట్టుబడి సాయం ఆగిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం చేపట్టిన మార్పులలో భాగంగా కొందరికే పెట్టుబడి సాయం రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యాయి. మిగతా రైతులకు నెలలు గడుస్తున్నా రైతుబంధు సాయం అందక పోవడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారు.




స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ రోహిత్ రాజ్ →

16వ పేజీలో...

## సీఎం పర్యటన భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్

# ఇసుక బకాసురుడు బోయపాటి అరెస్ట్?



- నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారం
- కాసులకు కక్కుర్తిపడి కటకటాలపాలు
- ఆంధ్రా నుండి ఖమ్మంకు సరఫరా
- అక్రమార్కుల గుట్టు రట్టుచేసిన పోలీసులు

క్రైం ఖమ్మం,మార్చి9,ప్రభాతవార్త:- నిబంధనలకు విరుద్ధంగా గుట్టుచప్పుడు కాకుండా ఇసుక వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతుంది. రాత్రింబవళ్లు ఇసుకదందాకు పాల్పడుతూ కొంతకాలంగా ఇసుకను తరలిస్తూ విక్రయించి సొమ్ము

2 లో..

## యంత్ర సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలి

- మణుగూరు ఏరియాలో పర్యటించిన డైరెక్టర్(ఈఅండ్ఎం) సత్యనారాయణరావు


8వ పేజీలో...

# ఆశల పల్లకీలో..

(మొదటి పేజీ తరువాయి..)

**-భద్రాద్రి భవితవ్యంకై ఎదురుచూపులు**

భద్రాచలం ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సుందరక్షేత్రం. నిత్యం వేలాదిమంది భక్తులు భద్రాద్రి రామున్ని దర్శించుకుంటారు. అయితే భద్రాచలం ప్రగతి ఇప్పటి వరకు అంతంత మాత్రంగానే ఉంది. గత ప్రభుత్వం సుందర భద్రాద్రి కోసం అడుగులు వేసింది. ఇందుకోసం మాస్టర్ ప్లాన్‌ను రూపొందించింది. ఆనాటి తుమ్మల సుందరభద్రాద్రికి ప్రగతి నమూనాలను తయారు చేపించి మాజీ సీఎం కేసిఆర్ దగ్గర పలు మార్లు చర్చించడం కూడా జరిగింది. దీనిపై త్రిదండి చిన్నజీయర్‌స్వామి వారు కూడా సమాలోచనలు జరిపారు. ఇక సుందర భద్రాద్రి సాధ్యమవుతుందని అందరూ భావించినప్పటికి ఆ ప్రణాళిక అటకెక్కింది. మాజీ సీఎం కేసిఆర్ కూడా భద్రాద్రి మొఖం చూడలేదు. 2015లో జరిగిన శ్రీసీతారాముల కళ్యాణ వేడుకకు మాత్రమే హాజరయ్యారు. ఆ తరువాత దేవాదాయ శాఖ మంత్రులను పంపించారు. దీనిపై ఆనాడు పెద్ద రాద్ధాంతమే జరిగింది. సాంప్రదాయబద్ధంగా తరతరాలుగా వస్తున్న ఆచారాన్ని కేసిఆర్ పట్టించుకోకపోవడం శోచనీయమని ప్రతిపక్షాలు గగ్గోలు పెట్టాయి. ఎన్నికల సమయంలో ఇదే ప్రధాన అస్త్రంగా సంధించడం జరిగింది. కేసిఆర్ ప్రకటించిన రూ.100కోట్లు, ఆ తరువాత వరదల నుండి భద్రాద్రిని కాపాడేందుకు ప్రకటించిన రూ.1000 కోట్లు ఏమయ్యాయంటూ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలు నిలదీసాయి. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో భద్రాద్రి భవితవ్యం సాధ్యమవుతోందని అందరూ భావిస్తున్నారు. భద్రాద్రి అభివృద్ధికి పాటుపడతానని ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి ఆనాడు ఎన్నికల సమయంలో భద్రాద్రి వచ్చిన సందర్భంగా ప్రకటించారు. దాంతో పాటు జిల్లాకు చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు మంత్రులు కావడం ఈ సారి భద్రాద్రి భవిష్యత్తుకు తప్పకుండా బీజం పడుతుందని అందరూ భావిస్తున్నారు. సీఎం నోట ఏ మంచి మాట వస్తుందోనని వెయ్యి కళ్ళతో రామభక్తులు ఎదురుచూస్తున్నారు. ఇటీవల హైద్రాబాద్‌లో భద్రాద్రి ప్రగతిపై డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు తుమ్మల, పొంగులేటి స్థానిక దేవస్థానం అధికారులతో సమావేశం కావడం ఇందుకు సంబంధించిన నివేదిక కోరిన నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి భద్రాద్రికి వరాలు ఇవ్వడం ఖాయమని తెలుస్తోంది. అదే జరిగితే సుందర భద్రాద్రి త్వరలోనే జరిగే అవకాశం ఉంది. ఆనాడు స్థల ప్రభావంతగా భద్రాద్రి అభివృద్ధిని చేపట్టలేకపోయామని బీఆర్ఎస్ పార్టీ మంత్రులు పదే పదే చెప్పుకుంటూ వచ్చారు. అయితే భద్రాచలానికి చెందిన ఆంధ్రలో కలిసిన ఆ ఐదు గ్రామపంచాయతీలను భద్రాచలంకు తీసుకువస్తే ఈ సమస్యనే ఉండదని స్థానికులు పేర్కొంటున్నారు. ఆంధ్ర సీఎంతో చర్చలు జరిపి కేంద్రంను ఒప్పిస్తే సకల సమస్యలు సర్దుబాటు అవుతాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. భద్రాచలం పట్టణం అటు పంచాయతీగా, ఇటు మున్సిపాలిటీగా లేకపోవడంతో ఇక్కడ ప్రజాస్వామ్య వ్యవస్థ దూరమైంది. అధికారుల పాలననే కొనసాగుతోంది. తక్షణమే భద్రాచలం పట్టణంలో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. భద్రాచలంలో మండల పరిషత్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. వెంకటాపురం, వాజేడు మండలాలు ములుగులో కలసిన నేపథ్యంలో ఆ రెండు మండలాలను కూడా భద్రాచలం నియోజకవర్గానికి తీసుకుని వస్తే భద్రాద్రికి పూర్వవైభవం వస్తుందని పలువురు జోష్యం చెపుతున్నారు. పర్ణశాలను కూడా మండలం చేయాల్సిన అవసరం ఏర్పడింది. అక్కడ రామాయణం థీమ్ పార్క్ ఏర్పాటు చేస్తామని గత ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికి అది అమలుకు నోచుకోలేదు. ప్రతి ఏటా వరదల సమయంలో భద్రాచలం ఏజెన్సీ ముంపుకు గురవుతోంది. భద్రాద్రికి ఇరువైపులా కరకట్టను ఏర్పాటు చేసి ఎత్తు పెంచాల్సిన అవసరం ఉంది. దుమ్ముగూడెం, చర్ల తదితర ప్రాంతాలకు కూడా కరకట్ట నిర్మించాల్సి ఉంది. భద్రాచలంలో మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతంలో బాలికల ఉన్నత విద్య సమస్యలు తీరుతాయి. భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిని ఇంకా అప్‌గ్రేడ్ చేయాల్సి ఉంది. సీఎం సోమవారం భద్రాచలం పర్యటన ఉన్న నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తం అయ్యింది. శనివారం భద్రాచలం వచ్చిన కలెక్టర్, ఎస్పీలు సీఎం పర్యటన ఏర్పాట్లను చూశారు. అధికారులతో సమావేశం అయ్యారు. సీఎం రాముడిని దర్శించుకున్న అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో వివిధ పథకాల లబ్దిదారులతో సమావేశం అవుతారు. ఇక్కడే అధికారులతో రివ్యూ సమావేశం ఉంది. భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తదితరులు సీఎం ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.



# రసవత్తరంగా సాగుతున్న మూడవ రాజీవ్‌గాంధీ అంతరాష్ట్ర క్రికెట్ పోటీలు

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

భద్రాచలం జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో పొదెం వీరయ్య యువసేన ఆధ్వర్యంలో జరుగుతున్న మూడవ రాజీవ్‌గాంధీ అంతరాష్ట్ర టెన్నీస్ బాల్ క్రికెట్ పోటీల్లో భాగంగా శనివారం జరిగిన మొదటి మ్యాచ్‌లో జగదీష్ లెవెన్ జట్టు, బీట్ లెవెన్ జట్టుపై మూడు వికెట్ల తేడాతో గెలిచింది. ముందుగా బ్యాటింగ్ చేసిన బీట్ లెవెన్ జట్టు 10 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 61 పరుగులు చేశారు. ప్రతిగా జగదీష్ లెవెన్ జట్టు 9.4 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 64 పరుగులు సాధించి విజయం సాధించారు. జగదీష్ లెవెన్ జట్టులోని జగ్గు 26 బంతుల్లో 31 పరుగులు చేశారు. ఈ జట్టులోని జగ్గుకి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ నాయకులు బుడగం శ్రీనివాస్ చేతులమీదుగా అందజేశారు. రెండవ మ్యాచ్‌లో మణి లెవెన్, రేగుబల్లి జట్ల మధ్య జరిగింది. ముందుగా బ్యాటింగ్ చేసిన మణి లెవెన్ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 113 పరుగులు చేశారు. జట్టులోని నితిన్ 21 బంతుల్లో 30 పరుగులు, పవన్ చందు 14 బంతుల్లో 27 పరుగులు, తేజ 13 బంతుల్లో 26 పరుగుల సాధించారు. గెలవడానికి 114 పరుగులు చేయాల్సిన రేగుబల్లి జట్టు 9 ఓవర్లలో కేవలం 37 పరుగులు మాత్రమే సాధించి అంతా అవుట్ అయ్యారు. మణి లెవెన్ జట్టులోని పండు రాక్స్ రెండు ఓవర్‌లలో కేవలం 12 పరుగులు మాత్రమే ఇచ్చి నాలుగు వికెట్ల తీయడంతో మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు వరించింది. ఈ అవార్డును ప్రముఖ ఎల్ఐసీ ఏజెంట్ పరిమి శ్రీనివాస్ అందజేశారు.

# ఇసుక బకాసురుడు “బోయపాటి” ఆరెస్ట్?

(మొదటి పేజీ తరువాయి..)

చేసుకుంటున్నవారిపై పోలీసులు నిఘా పెట్టారు. ఇసుక ధరలకు రెక్కలు రావడంతో బహిరంగమార్కెట్‌లో అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని ఇసుక వ్యాపారులు ఈ దందాకు తెరలేపారు.గతంలో భద్రాచలం గోదావరి ప్రాంతాల నుండి ఖమ్మానికి అక్రమంగా వ్యాపారం చేసిన వారి గుట్టు రట్టు కావడంతో కొంతకాలం ఓ ముఖ్యమైన వ్యాపారి ఇసుక వ్యాపారం నుండి తొక ముడిచారు.ఆ ప్రాంతాల నుండి ఇసుక రవాణా నిలిచిపోవడంతో తాజాగా కొత్త మార్గాన్ని ఎంచుకున్నారు. గత ఏడాది నవంబర్ వరకు ఖమ్మంలోని శ్రీశ్రీ సర్కిల్ సమీపాన బైపాస్‌రోడ్‌లో ఇసుకర్యాంప్ విచ్చలవిడిగా ఇబ్బడి ముబ్బడిగా వేలాది టన్నుల వ్యాపారం చేసి ప్రభుత్వం మారడంతో అట్టి వ్యాపారానికి స్వస్తి పలికినట్లు సమాచారం.తాజాగా ఆంధ్రా ప్రాంతం నుంచి గుట్టు చప్పుడు కాకుండా ఓ లారీలో ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని సమాచారం అందుకున్న ఖమ్మం టూటౌన్ పోలీసులు శనివారం చాకచక్యంగా పట్టుకున్న సంఘటన ఇది పోలీసులు కథనం ప్రకారం ఇసుక దందా వ్యాపారి బోయపాటి వాసు ఈ వ్యాపారంలో ప్రధాన సూత్రదారి ఇతనితో పాటు మరో ముగ్గురు చలమల వెంకటేశ్వర్లు,చలమల సుమంత్,మల్లెబోయిన సురేష్,అనే లారీ డ్రైవర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.అక్రమార్కుల గుట్టురట్టు చేసిన పోలీసులు వాసుతో సహా మిగతా ముగ్గురిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.మొత్తం మీద రేపు ఆదివారం సెలవు దినం కావడంతో శనివారం రాత్రి మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చనున్నట్లు సమాచారం. మెజిస్ట్రేట్ నిర్ణయం మేరకు రిమాండ్‌కు తరలించే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. ఇది ఇలా ఉండగా గతంలో జీరోదందా ఇసుక వ్యాపారానికి పాల్పడి ప్రభుత్వాయాదానికి భారీగా గండికొట్టిన ఆరోపణల నేపథ్యంలో చీకటి వ్యాపారం చేస్తూ పోలీసులు తనిఖీలో వాసుతో సహా మరో ముగ్గురు పట్టుబడటంతో ఖమ్మంలో ఎక్కడా చూసిన చర్చనీయాంశంగా మారింది.ఆం ధ్రప్రాంతం నుంచి ఇసుక అక్రమ రవాణాకు తెరలేపిన వాసు ఆరెస్ట్‌తో మిగిలిన వ్యాపారుల్లో ఆందోళన నెలకొంది.

# డివిజన్ స్థాయి మహిళా సదస్సును విజయవంతం చేయండి




**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**

ప్రగతి శీల మహిళా సంఘం(పీఓడబ్ల్యూ) జాతీయ కమిటీ పిలుపులో భాగంగా మార్చి 8న అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినం సందర్భంగా శనివారం దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరంలో మహిళ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు భద్రాచలం డివిజన్ అధ్యక్షురాలు కొడేం రాధ అధ్యక్షత వహించగా.. పీఓడబ్ల్యూ భద్రాచలం డివిజన్ గౌరవ అధ్యక్షురాలు పెద్దగొని ఆదిలక్ష్మీ, డివిజన్ కార్యదర్శి సున్నం భులక్ష్మి పాల్గొని, మాట్లాడుతూ.. మహిళలను వంటింటి కుందేలులా మార్చడానికి చేదలు పట్టిన కాలం చెల్లిన మనుధర్మ సిద్ధాంతాన్ని రాజ్యాంగ బద్ధం చెయ్యడానికి కేంద్రం బీజేపీ ప్రభుత్వం ఒక కుట్రపూరిత ఆలోచన చేస్తోందని వారు అన్నారు. రాజ్యాంగ హక్కుల్ని, మహిళల హక్కుల్ని కాలరస్తున్న బీజేపీ, దాని మిత్రపక్షాలకు వ్యతిరేకంగా పోరాడుదామని పిలుపునిచ్చారు. అంతేకాకుండా 10న అశ్వపురం, 11న బూర్గంపహాడ్ మండల స్థాయి సదస్సులతో పాటు 15న భద్రాచలం డివిజన్‌లో జరిగే డివిజన్ స్థాయి సదస్సుకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయ్యాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ ఉపాధ్యక్షురాలు కురసం సుజాత, రాపర్తి లక్ష్మీ, బండ్ల కమల, నాయకులు పర్సిక వెంకట రమణ, సొడే అచ్చెమ్మ, గలిగి నర్సమ్మ, తెల్లం బతుకమ్మ, బిళ్ళ చంద్రకళ, మోతుకురి అంజలి, కనితి వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.



# సుభాష్ చంద్రబోస్ రవన్నకు ఘననివాళి

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**

దుమ్ముగూడెం మండలం చిన్నారులగూడెంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథ ఆధ్వర్యంలో పీడిత ప్రజల ఆశాజ్యోతి రాయల సుభాస్ చంద్రబోస్ రవన్న 8వ వర్ధంతి జరిపారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి సాయి మాట్లాడుతూ.. కార్పొరేట్ వ్యవస్థను నాశనం చేసి కార్మిక కర్షక రాజ్యం కోసం పోరాడటమే రవన్నకు నిజమైన నివాళులు అన్నారు. ఈ కార్యక్రమంలో మాసు లైన్ మండల నాయకులు రాంచిట్టి కన్నయ్య, రమేష్, లక్ష్మి, రాజేష్, రోజు, రత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మోతెగడ్డ వీరభద్రుని కళ్యాణం



**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్ మండలం మోతెగడ్డ వీరభద్రుని కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. శివరాత్రి పర్వదినం ఆలయాన్ని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు కొనసాగాయి. అర్చకుల రాత్రివేళ ఎదుర్కోలు ఉత్సవం కనులపండువగా పూర్తి చేశారు. లింగోద్భవ సమయాన భద్రకాళి సమేత వీరభద్రుని కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు.

తాళ్లూరి పంచక్షరయ్య కుమారుడు తానా మాజీ అధ్యక్షుడు తాళ్లూరి జయశేఖర్ నీలిమ దంపతులు, వల్లూరిపల్లి వంశీకృష్ణ విజయరేణుక దంపతులు పీటల మీద కూర్చుని కళ్యాణోత్సవాన్ని పూర్తి చేశారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయం శివనామ స్మరణతో మార్మోగింది.

# మిస్టరీగా మారిన మిస్సింగ్ కేసు

## కొడుకు ఆచూకీ కోసం తల్లిదండ్రుల మనోవేదన

కామేపలి, మార్చి 9, ప్రభాతవార్త ః

గత 9నెలలుగా తన కొడుకు కనిపించకపోవడంతో కన్నీరు మున్నీరుగా రోధిస్తున్నామని వేతకాని ప్రాంతం అంటూ లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ ఈ విషయమై జీరో ఎఫ్ఐఆర్ నమోదైన ఇప్పటివరకు జాడలేదని వెంకటయ్యతండాకు చెందిన వాంకుడోత్ రాందాస్ కమ్లి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన కారేపల్లిలో శనివారం విలేఖరులతో మాట్లాడుతూ.... తమకు 4గురు కొడుకులు ఒక అమ్మాయి కలదన్నారు. తమ చిన్న కుమారుడైన వాంకుడోత్ శ్రీను (28) సంవత్సరాలుకు మహాబూబ్‌బాబద్ పట్న సమీపంలోని ఉత్తర తండాకు చెందిన మాలోత్ అఖిలతో 2సంవత్సరాల క్రితం వివాహం





జరిగిందన్నారు.

వారు కొంతకాలం సొంద గ్రామమైన వెంకటయ్య తాండ గ్రామంలో నివసించారన్నారు. భార్యభర్తలు ఇరువురు డిగ్రీ పూర్తి కావడంతో ఉపాధి అవకాశాల కోసం గత సంవత్సరం ఉత్తరతండా గ్రామానికి వెళ్లినట్లు తెలిపారు. అయితే జూన్ 20-23వ తేదీన మా గ్రామం నుండి బయలుదేరి వెళ్ళినట్లు తెలిపారు. కాగా జూన్ 23న ఉద్యోగం కోసమని హైదరాబాద్ బయలుదేరి వెళ్ళినట్లు తెలిసింది. అప్పటినుంచి మా కొడుకు జాడ కనబడకపోవడంతో పలు ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎంతకు మా కొడుకు శ్రీను చాలా తెలియకపోవడంతో అప్పటి సీఐని సంప్రదించి తాము పోలీస్ స్టేషన్‌లో జనవరి 27/2024న కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. కారేపల్లి పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ కేసు నమోదు చేసి కేసును మహాబూబాబాద్ సూపర్నింటెంట్‌కు కేసును బదిలీ చేసినట్లు తెలిపారు. ఇటీవల మహాబూబాబాద్ పోలీసులు తమను పిలిచి మీ కుమారుని మార్చి31వ తేది లోపు తీసుకురావాలని మౌఖికంగా ఆదేశించడం ఇదెక్కడి న్యాయమని వాపోయారు. ఈ ఘటనకు సంబంధించి మా కోడలు అఖిల కుటుంబ సభ్యులైన మాలోతు రంగి వారి బంధువులపైనే అనుమానం ఉందని ఈ విషయమై పోలీస్ అధికారులు విచారణ నిర్వహించి తమకు న్యాయం చేయాలని కోరారు.

# పూర్ణాహుతితో ముగిసిన శివ కళ్యాణోత్సవాలు

కామేపల్లి, మార్చి 9 ప్రభాతవార్త:

కామేపల్లిలోని బాలా త్రిపుర సుందరి ఇష్టకామేశ్వరిస్వామి దేవాలయంలో గత 3రోజులుగా నిర్వహిస్తున్న శివపార్వతుల కళ్యాణోత్సవాలు శనివారం పూర్ణాహుతితో అత్యంత వైభవంగా భక్తి శ్రద్దలతో ముగిశాయి. ఈ





సందర్భంగా ఆలయంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, చండీ హోమం, మూలమంత్రహోమాలతో పాటు స్వామి వారి కళ్యాణం అత్యంత వైభవంగా కన్నుల పండుగ నిర్వహించారు. స్వామి వారి కళ్యాణం విశిష్టతను కాశీ వనశ్రమానికి చెందిన శ్రీ రామనుజవాసు వివరించారు. అనంతరం రుద్రహోమం, చండీ హోమాలను మూలమంత్ర హోమాలను రుద్రాభిషేకాలను బలగం భార్గవసాయి, రామకృష్ణ నర్సింహశర్మ అవధనులచే శాస్త్రోత్సకంగా జరిపించారు. త్రయాహినిక దీక్షతో నిర్వహించిన కళ్యాణోత్సవాలు పూర్ణాహుతితో ముగిశాయి. అనంతరం పూలరథంలో హాజీ దంపతులను గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామమంతా ఓంకార నామంతో మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో భక్త మండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ, సాయికుమార్, కేసగాని



వెంకటేశ్వర్లు, పోరండ్ల నెహ్రూ, బైరోజు శ్రీనివాసరచారి, ఆంగోత్ రమేష్, శివకృష్ణ, నర్సింహా, చైతన్య, రఘుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వంటగ్యాస్ తగ్గింపుపై మహిళల హర్షం

రఘునాధపాలెం, మార్చి 9, ప్రభాతవార్త:-

కేంద్రప్రభుత్వం అంతర్జాతీయ మహిళా దినోత్సవ రోజున వంటగ్యాస్ సిలిండర్ దర రూ.100 తగ్గింపుపై మహిళలు, మహిళా సంఘాలు హర్షం వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా కేంద్రప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని ఆందోళనలో రాస్తారోకోలు ప్రదర్శనలు, నిరసనలు వ్యక్తం చేసే విషయం తెలిసిందే. దీని దృష్టిలో పెట్టుకొని ప్రధాన నరేంద్రమోడి ఎన్నికల వేళ లేదా మహిళా దినోత్సవాన్ని దృష్టిలో పెట్టుకొని ధర తగ్గడంతో మొత్తం మీద తగ్గించిన ధర తక్షణమే అమల్లోకి వచ్చే విధంగా ప్రకటన వెలువడంతో మహిళామణులు ఆనందం వ్యక్తం చేశారు. ఇది ఇలా ఉండగా ఉజ్వల్ గ్యాస్‌బండ ధర రూ.503కే వర్తించే విధంగా కూడా వర్తింపచేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో గ్యాస్ వినియోగించే గృహిణులు బండధర కొంతవరకు అయినా తగ్గినందు వల్ల ఆయా కుటుంబాల్లో ఉపశమనంతో పాటు ఆనందోత్సవాలు వెల్లివిరిసాయి.

## నారి శక్తి రన్ విజేతలకు బహుమతులు ప్రధానం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని శనివారం స్థానిక టీటీడబ్ల్యూఆర్‌జేసీ కళాశాల నందు నెహ్రూ యువ శక్తి ఖమ్మం, డీఆర్‌డీఏ భద్రాద్రి వారి ఆధ్వర్యంలో నారి శక్తి రన్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విజేతలుగా నిలిచిన మొదటి స్థానం పీ.ఇందు, రెండవ స్థానం ఎల్.ఉత్తేజిత, మూడవ స్థానం కే.జోస్న దేవీలకు ముఖ్య అతిధిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపల్ దేవదాసు చేతులమీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం జే.జగదీష్, కళాశాల పీఈటీలు, ఐకేపీ సీసీలు, వీవోఏలు, కళాశాల విద్యార్థులు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ నిర్మాణ పనులను పర్యవేక్షించిన జడ్పీటీసీ శ్రీలత

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

శనివారం లక్ష్మీపురం గ్రామంలో ఎంపీ లాడ్ నిధుల నుండి రూ.45లక్షలతో నూతనంగా నిర్మించనున్న సీసీ డ్రైన్స్ నిర్మాణ పనులను బూర్గంపహాడ్ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత పర్యవేక్షించారు.

## బలరాంనాయక్‌ను ఎంపీ అభ్యర్ధిగా ఎంపిక పట్ల హర్షం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్ధిగా పోరిక బలరాంనాయక్ ఎంపిక పట్ల భద్రాచలం కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి బాణాసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఎంపీగా, కేంద్రమంత్రిగా పనిచేసి పార్లమెంట్‌లో భద్రాచల ప్రాంత సమస్యలను వివరించి ఈ ప్రాంత అభివృద్ధి కోసం నిధులు తీసుకువచ్చిన ఘనత బలరాంనాయక్‌కే దక్కుతుందని అన్నారు. భద్రాచలం నియోజకవర్గంలో ప్రతి సమస్యపై అవగాహన కలిగిన వ్యక్తి బలరాంనాయక్ అని, మరోసారి ఎంపీ అభ్యర్ధిగా గెలిపించుకోవాల్సిన అవసరం చాలా ఉందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కాబట్టి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్ధిగా ప్రజలు ముందుకు వస్తున్న బలరాం నాయక్‌ను గెలిపించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సరెళ్ళ నరేష్, టీపీసీసీ సభ్యుడు బుడగం శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతిరేల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బోగాల శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ నాయకుడు బలుసు నాగసతీస్, బత్తుల తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## ఎన్‌సీడబ్ల్యూఏ ఉద్యోగుల అన్యువల్ ఇంక్రిమెంట్‌కోసం ఆడిట్ సిబ్బంది తనిఖీ



కొత్తగూడెం, మార్చి 9 - ప్రభాతవార్త:

రెండు రోజుల పాటు ఏరియాలోని ఎన్‌సీడబ్ల్యూఏ ఉద్యోగులకు మార్చి నెలలో అర్హతను అనుసరించి అన్యువల్ ఇంక్రిమెంట్ యొక్క బేసిక్ అప్డేషన్ కోసం కార్పోరేట్‌లోని ఆడిట్ డిపార్ట్‌మెంట్ వారిచే తనిఖీ చేయించారు. గతంలో ఈ అన్యువల్ ఇంక్రిమెంట్ ఆడిటింగ్ కార్పోరేట్ ఆఫీసర్‌కు వెళ్లి ఆడిటింగ్ జరిగేది. ఇప్పుడు ఈ ప్రక్రియ ఏరియా ఆడిట్ విభాగం వారు వచ్చి ఉద్యోగుల అన్యువల్ ఇంక్రిమెంట్ మార్చి నెలసరి జీతంతో రావడం కోసం, ఎటువంటి జాప్యం జరగకుండా ఉండేందుకు ఇంటర్నల్ ఆడిట్ డిపార్ట్‌మెంట్ వారి యొక్క బృందంతో ఈ ఆడిటింగ్‌ను ఏరియాలోని జీఎం కార్యాలయంలో నిర్వహించారు. ఏరియా జీఎం శాలెంరాజు పాల్గొని ఆడిట్ జరిగే తీరును పర్యవేక్షించారు. ఉద్యోగుల అన్యువల్ ఇంక్రిమెంట్ ఆలస్యం కాకుండా త్వరితగతిన చేయడానికి ఏరియాకు వచ్చిన ఏజీఎం ఫైనాన్స్ ఇంటర్నల్ అధికారి బీబత్స, ఇంటర్నల్ ఆడిట్ టీంకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీఎం కోటిరెడినడ, ఏజీఎం ఫైనాన్స్ హనాసుమలత తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగిని పరామర్శించిన టీబీజీకేఎస్ నాయకులు

కొత్తగూడెం, మార్చి 9 - ప్రభాతవార్త:



సింగరేని కొత్తగూడెం ఏరియా జీకేవోసీలో వెల్డర్‌గా పనిచేస్తున్న ప్రసాద్ డ్యూటీ ముగించుకొని తన బైక్‌పై ఇంటికి వెళ్తున్న క్రమంలో ఎదురుగా వస్తునర్న కారు ఢీకొనడంతో జరిగిన ప్రమాదంలో తీవ్ర గాయాలపాలయ్యాడు. వెంటనే క్షతగాత్రుడిని కొత్తగూడెం ప్రధాన ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న టీబీజీకేఎస్ నాయకులు శనివారం పరామర్శించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కామినేని ఆస్పత్రికి తరలించాలని వైద్యులతో మాట్లాడి రిఫర్ చేయించారు. టీబీజీకేఎస్ నాయకులు కాపు కృష్ణ, విజయ్, రామారావు, కుమారస్వామి, శ్రీనివాస్, జిదుల రాజేశ్వరరావు, బిక్షపతిలు

## జూలూరుపాడులో గంజాయి పట్టివేత..?

జూలూరుపాడు, మార్చి 9 - ప్రభాతవార్త:

మండల కేంద్రంలో శనివారం అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పట్టుకున్నట్లు తెలిసింది. కొత్తగూడెం వైపు నుంచి ఖమ్మం వైపు వెళ్తున్న కారులో సుమారు 60 కేజీల గంజాయినిపట్టుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రోడ్డు ప్రమాదంలో యువకునికి తీవ్ర గాయాలు

కామేపల్లి, మార్చి 9 ప్రభాతవార్త:



రోడ్డు ప్రమాదంలో యువకునికి తీవ్ర గాయాలైన సంఘటన కామేపల్లి మండలం తాళ్ళగూడెం పెద్దమ్మతల్లి ఆలయం సమీపంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. అందుకు సంబంధించిన వివరాలు స్దానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి....తాళ్ళగూడెం గ్రామానికి చెందిన నాగరాజు కారేపల్లి క్రాస్ రోడ్డులోని మిల్లులో పని ముగించుకొని ఇంటికి సైకిల్‌పై వెలుతుండగా ఆ రహదారిలో ప్రయాణిస్తున్న ఓ వాహనం ఢీకొంది. దీంతో అతనికి తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన అతనికి 108 సిబ్బంది ప్రథమ చిక్సిత నిర్వహించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## రేపు ఆల్‌పెన్షనర్స్ కార్యాలయంలో ఉచిత కంటి పరీక్షలు




భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :
భద్రాచలంలోని పాత ఎల్ఐసీ కార్యాలయం ఎదురుగా గల ఆల్‌పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వరంగల్ శరత్ మ్యాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ ఐ ఆసుపత్రి వరంగల్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు బంధు వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు, ఉపాధ్యాయులు, హెల్త్‌కార్డులు కలిగిన వారందరూ అర్హులేనని, కంటి పరీక్షల అనంతరం క్యాటరాక్ట్ కలిగినటువంటి వారిని అదే రోజు ఆసుపత్రిలో వారి వాహనంలో వరంగల్ తీసుకుని వెళ్ళి ఆపరేషన్‌లు నిర్వహించి ఉచితంగా మందులు, భోజన వసతి సౌకర్యాలు కల్పించి తిరిగి భద్రాచలంలోని కార్యాలయం వద్ద వారి వాహనాలలో తీసుకువచ్చి దింపుతారని వెల్లడించారు. కావున ఈ అవకాశాన్ని ప్రభుత్వ పెన్షనర్‌లు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, హెల్త్‌కార్డు కలిగిన వాళ్ళందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రకటన విడుదల చేసిన వారిలో ప్రధాన కార్యదర్శి కే.ఎస్.ఎల్.వి.ప్రసాద్, కోశాధికారి డీ.కృష్ణమూర్తి, నాళం సత్యనారాయణ, గౌరవ అధ్యక్షుడు వై.మంగయ్య, జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎంవీఎష్ నారాయణ, ఉపాధ్యక్షుడు, రాజబాబు, టీ.శివప్రసాద్, సుబ్బయ్యచౌదరి, గోర్సా మురళీకృష్ణ, ఎం.కిషన్‌రావు, చుక్క రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

### నారి శక్తి ఫిట్నెస్ రన్ కార్యక్రమం

దుమ్ముగూడెం ప్రభాతవార్త:
శనివారం దుమ్ముగూడెం మండల పరిధిలో బి.కొత్తగూడెం గ్రామ పంచాయతీలో నెహ్రూ యువ కేంద్రం ఖమ్మం వారి సహకారంతో ఎఫికర్ స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నారి శక్తి ఫిట్నెస్ రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ కటిబోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో అత్యున్నత శిఖరాలు అధిరోదించాలని ఆయన కోరారు. అనంతరం బహుమతులు పంచి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఈఎఫ్ఐసీఓఆర్ సంస్థ నుంచి




ధర్మరాజు, మల్లయ్య, కాళేశ్వరావు, సావిత్రి, కిరణ్‌బాబు, జన్బాబు, వెంకటేష్, జి.సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఇంటి స్థలం, డబుల్‌బెడ్‌రూం ఇచ్చి ఆదుకోవాలి



భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :
భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లాడి పౌల్‌రాజ్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావుకు ఏఎంసీ కాలనీలో నివసిస్తున్న ఎస్సీ, బీసీ, మైనార్టీ నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ఇంటి స్థలం లేదా డబుల్‌బెడ్‌రూం ఇళ్ళు ఇప్పించాలని వినతిపత్రాన్ని అందించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నిరుపేదలందరికి ఇంటి స్థలం లేదా డబుల్‌బెడ్‌రూం వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో దాసరి నాగమణి, బర్ల భవాని, మొరంపల్లి అనూష, వాల్లారపు జయమ్మ, సందా మేరీ, మొరంపల్లి పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపించాలి.. రాష్ట్ర అధ్యక్షుడు దేవయ్య పటేల్




భద్రాచలం టౌన్,ప్రభాతవార్త:
మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ఉన్న మున్నూరు కాపులు జనాభా శాతంలో అధిక భాగంలో ఉన్న మున్నూరు కాపులు జనాభా శాతంలో అధిక భాగంగా ఉన్నామని, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూడా మున్నూరు కాపు సభ్యులకు తక్కువ సీట్లు కేటాయించారని, రాష్ట్ర జనాభాల్లో కులాల ప్రాతికపదిన కులాల కార్పొరేషన్‌లో ఏర్పాట్లు చేసే వారికి ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందని, మున్నూరు కాపులకు మున్నూరు కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని దేవయ్య పటేల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ఉన్న ఎమ్మెల్యేకు మంత్రులకు ప్రతి ఒక్కరికి వినతిపత్రం అందజేయడం జరిగిందని తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో మున్నూరు కాపులు ఓట్లు ద్వారానే ఈ రోజున కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల్లో మున్నూరు కాపుల సంక్షేమం కోసం ఎలాంటి కృషి చేయలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి బడ్జెట్ రెండు లక్షల 50వేల కోట్లలో మున్నూరు కాపు కార్పొరేషన్‌కి రూ.5వేల కోట్లు కేటాయించలేరా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో మున్నూరు కాపులు జనాభాలో అధిక శాతం కలిగి ఉన్నారు. వీరు సామాన్య కుటుంబాలు చెందిన వారని, వీరులో నిరుద్యోగులు ఎక్కువ శాతం మంది ఉన్నారని, వీరికి ఉపాధి చూపించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపించి మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.5వేల కోట్లు నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షుడు డాక్టర్ పిన్నింటి రాజశేఖర్, ఎడ్ల రవి పటేల్, బడి సంజయ్, బాలకృష్ణ పటేల్, దేశెట్టి శివ, రాయుడు పటేల్, వల్లల ప్రసాద్‌రావు, రంగారావు, నాగ భూషణం, బాపట్ల మురళి, వరాల వేణు, తుమ్మల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## శివ నామస్మరణతో మార్మోగిన సాకేతపురి



బూర్గంపహాడ్ ప్రభాతవార్త:
సాకేతపురి ఆంజనేయ స్వామి ఆలయ సన్నిధిలో వేంచేసి ఉన్న శ్రీ అన్నపూర్ణ రామలింగేశ్వర స్వామివారికి శివరాత్రి సందర్భంగా ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అలంకరణ అష్టోత్తరం, నీరాజనం, మంత్రపుష్పం జరిగింది. సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 1 గంట వరకు స్వామి సన్నధిలో ప్రత్యేకమైన కార్యక్రమాలు దీపోత్సవం బిల్వార్చన బస్మాభిషేకం లింగోద్భవ సమయంలో వివిధ పళ్ళ రసాలతో అభిషేకం, అలంకరణ అనంతరం తీర్థ ప్రసాద వితరణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని వేద పండితులు సాయి కిరణ్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం సాకేతపురి ఆంజనేయ స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో ఎం.వి.సుబ్రహ్మణ్యం, పీ.నాగభూషణ శాస్త్రి, రాజశేఖర్, గోవర్ధన్, రంగారావు, ఏ.శ్రీనివాస్ రెడ్డి, సత్తిబాబు, కైఫ్ అంకిరెడ్డి, అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

## ఎంపీ టికెట్ ఆదివాసీ అభ్యర్థులకే కేటాయించాలి



దుమ్ముగూడెం ప్రభాతవార్త:
శనివారం దుమ్ముగూడెం మండలం సీతానగరం గ్రామ పరిధిలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణలో అన్ని రాజకీయ పార్టీలు మహబూబాబాద్ ఎంపీ టికెట్ విషయంలో లంబాడి వర్గానికి సంబంధించిన అభ్యర్థులకే పెద్ద పీట వేసి ఎంపీ టికెట్ ఇవ్వండం అనేది ఆదివాసీ నాయకులుగా ఆదివాసీ సమాజం జీర్ణించుకోలేకపోతున్నామని మండిపడ్డారు. ఈనెల 11వ తారీఖున భద్రాచలం రానున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిని ఏజెన్సీ చట్టాల అంశాలపై జీవో నెంబర్ 3ని పునరుద్ధరణ చేయుట కొరకు, మహబూబాబాద్ ఎంపీ టికెట్ ఆదివాసీ అభ్యర్థికే ఇప్పించాలని పలు సమస్యలతో కూడిన వినతిపత్రం ఇవ్వడానికి ఆదివాసీ సమాజం సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు సొందిమల్లు దొర, ఆదివాసీ యూత్ లీడర్ తెల్లం హరికృష్ణ, డివిజన్ కార్యదర్శి కోరం మురళి, కారం నవీన్, వాగే అల్లేష్, వాగే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బూర్గంపహాడ్ యూత్ కాంగ్రెస్ నేతృత్వంలో సన్నాహక సమావేశం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:
రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల పంపిణీకై శ్రీకారం చుట్టేందుకుగాను, లాంఛనంగా ప్రారంభించడానికి ముఖ్యఅతిథిగా మార్చ్ 11న పినపాక నియోజకవర్గం, మణుగూరు వస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యనుముల రేవంత్ రెడ్డి ప్రజాదీవెన సభను విజయవంతం చేసేందుకై నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పోతురెడ్డి శ్రీనివాస రెడ్డి నేతృత్వంలో స్థానిక యువజన కాంగ్రెస్ నాయకులు, శ్రేణుల సమన్వయంతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెసన పట్టణ అధ్యక్షులు మందా నాగరాజు, సీనియర్ నాయకులు, ప్రముఖ న్యాయవాది భజన సతీష్, అబ్దుల్ ఘని, గుండె వెంకన్న, యువజన శ్రేణులు నిమ్మల హరీష్ యాదవ్, యడమకంటి సుధాకర్ రెడ్డి, సారథి, ఇతర యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఎన్ఎస్‌యుఐ సభ్యులు, పార్టీ సోషల్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.



## 2017 పీఆర్సీ ప్రకటించడం పట్ల ఆర్టీసీ ఉద్యోగుల హర్షం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :
తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు 2017 పీఆర్సీ ఇచ్చినందుకుగాను భద్రాచలం ఆర్టీసీ డిపోలో అధికారులు శనివారం సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎం.డీ.సజ్జనర్, ఉద్యోగులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం డిపో మేనేజర్ రామారావు ఆధ్వర్యంలో ఉద్యోగులకు స్వీట్లు పంపిణీ చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



# రాష్ట్రస్థాయి ఎడ్లపందాలను ప్రారంభించిన సీఐ మధు

మధిరరూరల్, మార్చి 9, ప్రభాతవార్త: మహాశివరాత్రి జాతరను పురస్కరించుకొని మధిర శ్రీమృత్యుంజయస్వామి ఆలయం సమీపంలో శనివారం ఏర్పాటుచేసిన రాష్ట్రస్థాయి ఎడ్లపందాల పోటీలను సీఐ డి.మధు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మధు మాట్లాడుతూ జాతర సందర్భంగా ఎడ్లపందాలను





నిర్వహించటం అభినందనీయంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్ఐ సంధ్య, మధిర ఏఎంసీ మాజీ చైర్మన్ రంగా హన్మంతరావు, మాజీ శివాలయం చైర్మన్ పాటిబండ్ల సత్యంబాబు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, నాయకులు దుంపా వెంకటేశ్వర్‌రెడ్డి, దారా బాలరాజు, రవి, కోట దేవిడ్ మొండితోక సుధాకర్, మునుగోటి వెంకటేశ్వర్లు, కర్నాటి రామారావు, పారుపల్లి విజయ్‌కుమార్, యన్నం కోటేశ్వరరావు, కర్లపూడి వాసు, నిడమానూరి వంశీకృష్ణ, అయిలూరి సత్యనారాయణరెడ్డి, బెజవాడ రవిబాబు, ఆదిమూలం శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, వంకాయలపాటి నాగేశ్వరరావు, చిలివేరు బుచ్చిరామయ్య, తేజావత్ బాలూనాయక్, దూదేకుల జానీ, సంపసాల రామకృష్ణ పాల్గొన్నారు.

ఎడ్లపందాల పోటీల కార్యక్రమంలో పాల్గొన్న విక్రమాదిత్య

మధిర శ్రీమృత్యుంజయస్వామి ఆలయం సమీపంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి



ఎడ్లపందాల పోటీల కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తనయుడు సూర్య విక్రమాదిత్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెండా ఊపి పోటీలను ప్రారంభించారు.




## కొనసాగుతున్న వైద్యశిబిరం

మధిరరూరల్, మార్చి 9, ప్రభాతవార్త:



మహాశివరాత్రి సందర్భంగా మధిర శివాలయ ప్రాంగణంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వరికూటి సుబ్బారావు ఆదేశాల మేరకు దెందుకూరు పీహెచ్‌సీ డాక్టర్ పృథ్వీరాజ్ నాయక్ ఆధ్వర్యంలో వైద్యశిబిరాన్ని ఏర్పాటుచేశారు. గత రెండు రోజుల నుంచి ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తూ తిరునాళ్లకు వచ్చే భక్తులకు ప్రథమ చికిత్స అందిస్తూ ఆరోగ్య సూత్రాలను బోధిస్తున్నారు. ప్రథమ చికిత్స చేసి అత్యవసర సమయంలో 108కి కాల్ చేయాలని వైద్య సిబ్బంది సూచనలు ఇస్తున్నారు. దేవాలయ కమిటీ ఆరోగ్య సిబ్బందికి అన్ని ఏర్పాట్లు చేసింది. ఆయుష్ వైద్యురాలు డాక్టర్ హేమలత, ఆరోగ్య పర్యవేక్షకులు సుబ్బలక్ష్మీ, లంకా కొండయ్య, ఆశాకార్యకర్తలు షిఫ్టుల వారీగా క్యాంపు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వి.విజయకుమారి, జె.విజయలక్ష్మీ, లీలా, వై.లక్ష్మీ, గుర్రం శ్రీనివాస్, సరిమళ్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# రెండు జిల్లాల స్థాయి ట్రాక్టర్ రివర్స్ పోటీలు

మధిరరూరల్,(ఎర్రుపాలెం, ) ప్రభాతవార్త: మండలంలోని బనిగండ్లపాడు గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా ఖమ్మం, ఏపీలోని ఎన్టీఆర్ జిల్లాల స్థాయిలో శనివారం నిర్వహించిన ట్రాక్టర్ రివర్స్ పోటీలను శివాలయం చైర్మన్ యన్నం పిచ్చిరెడ్డి, పెద్దగోపవరం సొసైటీ చైర్మన్ శీలం అక్కిరెడ్డి, దాతలు శీలం పట్టాభి సీతారామరెడ్డి, చిదం బిక్షపతి, పరమేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ పోటీల్లో 25ట్రాక్టర్లు పాల్గొన్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ప్రథమ, ద్వితీయ బహుమతులను సఖినవీడు గ్రామానికి చెందిన యరమల భాస్కర్‌రెడ్డి యూత్ సభ్యులు మల్లారపు శ్రీనివాసరావు, యరమల నర్సిరెడ్డి గెలుపొందగా, తృతీయ బహుమతిని బుచ్చిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన శీలం



రవీందర్‌రెడ్డి, చతుర్థ బహుమతిని యరమల భాస్కర్‌రెడ్డి యూత్ గెల్చుకున్నాయి. విజేతలైన వారికి బహుమతులను ఆదివారం అందజేయటం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బాజాల శ్రీనివాసరావు, తల్లపురెడ్డి వెంకటరెడ్డి, రామిరెడ్డి, లక్ష్మణ్, పెద్దమళ్ల మోహన్‌రావు, రాంబాబు, దండమూడి రవి, గూడూరు శ్రీనివాసరెడ్డి, వేమిరెడ్డి రామిరెడ్డి, వెదురు కృష్ణారెడ్డి, పత్తి అప్పారావు, గుట్టముక్కల సత్యం, శీలం కృష్ణారెడ్డి, బొగ్గల శ్రీనివాసరెడ్డి, పెద్దమళ్ల శ్రీను పాల్గొన్నారు.

## గురుకుల ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి సన్మానం



మధిరరూరల్, మార్చి 9, ప్రభాతవార్త: మధిరలో గురుకుల ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి టీఎస్‌యూటీఎఫ్ మధిర మండలశాఖ ఆధ్వర్యంలో శనివారం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులుగా ఎంపికైన సిరిమళ్ల ప్రవీణ్, బాజోజు శృతి, వేల్పుల కృష్ణాయమ్మలను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్.నాగూర్‌వలి, మధిర ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ రావిరాల లక్ష్మణ్‌రావు, మధిర మండల అధ్యక్ష, కార్యదర్శులు ఏ.వినోద్‌రావు, ఈ.వీరయ్య, మండల మహిళా కార్యదర్శి రాణి, కాంప్లెక్స్ కన్వీనర్లు చేదే రాణి, డి.కవిత, మండల ఉపాధ్యక్షుడు షేక్.ఇబ్రహీం, కోశాధికారి బి.చెన్నయ్య, సాధు సమాధానం, ధనిశెట్టి భాస్కర్‌రావు, మల్లారాజు, కూరపాటి రమేష్, వై.చిన్ని, మొండ్రు ఆశీర్వాదం పాల్గొన్నారు.

## త్రిశూల స్నానంతో ముగిసిన ఉత్సవాలు

చండ్రుగొండ, (అన్నపురెడ్డిపల్లి,) మార్చి 09, ప్రభాతవార్త



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంబ సమేతశ్రీ మల్లిఖార్జున స్వామివారి దేవాలయంలో గత మూడు రోజులుగా జరుగుతున్న ఉత్సవాలు శనివారంత్రిశూల స్నానంతో ముగిసాయి. ఆలయంలో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా నూతన కమిటీ సభ్యులఆధ్వర్యంలో ఆలయ మేనేజర్ పాకాల వెంకటరమణ ఏర్పాట్లు చేశారు. సాయంత్రం గ్రామ పురవీధులలో స్వామివారు ఊరేగింపుగా బయలు దేరి భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి ఆలయ ప్రాంగణంలో జరిగినసాంస్కృతిక కార్యక్రమాలలో జబర్దస్త్ రాజమౌళి టీం భక్తులను అలరించారు.

## అహలే సున్నత్వల్ జమాతే కార్యాలయం ప్రారంభోత్సవం





కొత్తగూడెం, మార్చి 9 - ప్రభాతవార్త: ఆహాలే సున్నత్వల్ జమాతే కమిటీ జిల్లా కార్యాలయాన్ని సంస్థ సెక్రటరీ జనరల్ మహబూబ్ ఖాద్రీ శనివారం ప్రారంభించారు. సంస్థ ఆధ్వర్యంలో కూలీలైన్ లేపాక్షి హోటల్ లైన్‌లో ఏర్పాటు చేసిన జిల్లాకార్యాలయాన్ని మహబూబ్ ఖాద్రీ ప్రారంభించారు. జిల్లా అధ్యక్షుడు అమీర్ ఖాద్రీ అధ్యక్షతన జరిగిన వక్తలు ప్రసంగిసూనత ముస్లిం మైనార్టీల కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ప్రభుత్వ పథకాల వివరాలు, ధరఖాస్తులు దితర సేవలు సంస్థ కార్యాలయం ద్వారా ఉచితంగా అందుబాటులోకి తేవడం జరిగిందని, అర్హులైన ముస్లీం సోదరులు ఈ అవకాశాలను ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి యాకూబ్ ఖాద్రీ, వర్కింగ్ ప్రెసిడెంట్స్ మహ్మద్ హుస్సేన్ ఖాన్, ఖమర్, ఉప అధ్యక్షుడు గౌస్ మోహినుద్దీన్, షమీ, రఫీక్ పాషా, అక్తర్‌పాషా, బాబుజానీ, కరీం, షేక్ నయాం చిష్టీ, యువజన నాయకులు దావూద్, షోయబ్, అడ్వకేట్ సాధిక్‌పాషా పాల్గొన్నారు.

## వడ్డీ డబ్బులు రైతుల ఖాతాలలో జమ చేసేందుకు డైరెక్టర్లు సహకరించాలి

కామేపల్లి, మార్చి 9 ప్రభాతవార్త: వడ్డీ డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేయడానికి డైరెక్టర్లు సహకరించాలని కామేపల్లి సొసైటీ చైర్మన్ కాట్రాల రోశయ్య కోరారు.శనివారం సొసైటీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ప్రసంగించారు సొసైటీలోని 700ల మంది వడ్డీ కట్టిన రైతుల ఖాతాల్లో జమ కావాల్సిన డబ్బులు, రెన్యువల్ కావల్సిన రూ.2కోట్ల 14లక్షలు వారి ఖాతాలో జమ కాకుండా నిలిచిపోయాయన్నారు.ఈ నెల 31లోగారైతుల రుణాలు రెన్యువల్ చేయకపోతే సొసైటీ వాయిదా మీరిన సొసైటీగా అయ్యే ప్రమాదం ఉందని అన్నారు.ఇప్పటికైనా పాలకవర్గ సభ్యులు వచ్చే వడ్డీ పైసలు రైతుల ఖాతాల్లో జమ చేయడానికి సహకరించాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో సీఈవో గాదె నాగయ్య, సొసైటీ డైరెక్టర్ దేవేండ్ల యాదగిరి పాల్గొన్నారు.

## ఘనంగా రుద్రహోమం

ఎర్రుపాలెం, మార్చి 9, ప్రభాతవార్త:



బనిగండ్లపాడు గ్రామంలో శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి ఆలయంలో శనివారం అర్చకులు బ్రహ్మశ్రీ కాశీవజ్జల నర్సింహమూర్తి, చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కుంకుమపూజ, రుద్రాభిషేకాలు ఘనంగా నిర్వహించారు. పలువురు దంపతులు రుద్రహోమం పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శివాలయం కమిటీ చైర్మన్ యననం పిచ్చిరెడ్డి, ఫౌండర్ అయిలూరి అంకిరెడ్డి, కార్యదర్శి పెద్దమళ్ల మోహన్‌రావు, తల్లపురెడ్డి సత్యనారాయణరెడ్డి, పాల్గొన్నారు.

## నేడు మండలంలో డిప్యూటీ సీఎం పర్యటన

మధిరరూరల్, మార్చి 9, ప్రభాతవార్త: ఆదివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పర్యటించనున్నారని కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, మిరియాల రమణగుప్తా తెలిపారు. మధిరలోని ట్యాంక్‌బండ్ విస్తరణ,జూనియర్ కాలేజీ కాంపౌండ్‌వాల్, నిధానపురం వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి, ఆత్కూరువరకు రోడ్డునిర్మాణానికి శంకుస్థాపనలు చేస్తారు.

# సీఎం సభాస్థలి ఏర్పాట్లను పరిశీలించిన జెడ్పీ చైర్మన్ కంచర్ల

**కొత్తగూడెం, మార్చి 9 - (ప్రభాతవార్త):** సోమవారం నాడు పలు అధికార కార్యక్రమాల్లో పాల్గొనడానికి వస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొనే సభాస్థలి ఏర్పాట్లను భద్రాచలం మాజీ ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొదెం వీరయ్య, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో కలిసి జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు పరిశీలించారు. ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నమ్మి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఘనమైన విజయాన్ని అందించినందున,



ప్రజలు నమ్మకాన్ని వమ్ముచేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే నాలుగు హామీలను అమలు పర్చిందని, ఇంకనూ మిగిలిన పథకాలలో ఒకటైన గృహలక్ష్మీ పథకాన్ని పేద ప్రజలకు మొదటిగా జిల్లా నుంచి అమలు చేయడానికి జిల్లాకు విచ్చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డికి ఘనంగా



ఆహ్వానం పలుకుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ సీనియర్ నాయకులు ఆళ్ల మురళి, డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇంచార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




## విజయసంకల్ప సమ్మేళనం సభను జయప్రదం చేయండి



**చుంచుపల్లి, మార్చి 9 - (ప్రభాతవార్త):** ఈ నెల 12వ తేదీన హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో జరిగే పోలింగ్ బూత్, ఆపై నాయకులతో జరిగే విజయసంకల్ప సమ్మేళనం సభను జయప్రదం చేయాలని బీజేపీ చుంచుపల్లి మండల అధ్యక్షుడు రాయుడు నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. మండలంలోని గౌతంపూర్ పంచాయతీలో బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... మండలంలోని బూత్ అధ్యక్షులు శక్తికేంద్రాల ఇంచార్జులు, మండల నాయకులు అందరూ మోదీ చేసిన అభివృద్ధిని ప్రతీ ఇంటికి వివరించాలని అన్నారు. ఆరు దశాబ్దాలలో జరగని అభివృద్ధిని ఒక దశాబ్ద కాలంలో చేసి చూపించారని అన్నారు. మూడో సారి కూడా మోదీ ప్రధాని అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బడే రమేష్, స్వప్న, నాగేశ్వరరావు, ప్రశాంత్, విజయ్, పద్మ, లక్ష్మీ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే మహిళలకు రక్షణ: దేవీప్రసన్న

**చుంచుపల్లి, మార్చి 9 - (ప్రభాతవార్త):** కాంగ్రెస్ పార్టీతోనే మహిళలకు పూర్తి రక్షణ ఉంటుందని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న అన్నారు. నారీ న్యాయ సమ్మేళన్ సమాహార్‌లో భాగంగా విద్యానగర్‌కాలనీలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పాల్గొని కేక్ కట్ చేశారు. భారత్‌జోడో న్యాయ యాత్ర ద్వారా రాహుల్‌గాంధీ నారీమణుల బాధలు తెలుసుకున్నారని, నారీ న్యాయ సమ్మె సమాహార్ ద్వారా మహిళలు చైతన్యం కావాలని, గత యూపీఏ ప్రభుత్వం మహిళలపై లైంగిక దాడులకు గురైనటువంటి నిర్భాగ్యుల కోసం నిర్భయ చట్టాన్ని తెచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. నిర్భయ చట్టంతో పాటు దాన్ని నిర్వర్తించడానికి నిధులను కేటాయిస్తే ఇప్పటి బీజేపీ పార్టీ ప్రభుత్వం కనీసం 30 శాతం కూడా ఖర్చు చేయడం లేదని, పూర్తిగా విస్మరించిందని,



ఇలాంటి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బోడ దివ్య, కమలమ్మ, శ్రీలక్ష్మీ, శారద, సుశీల, నాగమ్మ, అనీత, హైమ, విద్య, స్వాతిరెడ్డి, కౌన్సిలర్ సత్యభామ, అనురాధ, మాజీ కౌన్సిలర్ ఆకుల రాధ, డాక్టర్ కవిత తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కాలేజీల రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా 'మాచవరపు'







**కొత్తగూడెం, మార్చి 9 - (ప్రభాతవార్త):** తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాలల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కొత్తగూడెం కృష్ణవేణి - త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ మాచవరపు కోటేశ్వరరావు నియమితులయ్యారు. శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ఆయనతో పాటు అసోసియేట్ ప్రెసిడెంట్‌గా వీరారెడ్డి, ఉపాధ్యక్షులుగా కోటేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ప్రవీణ్‌రెడ్డిలు ఎంపికైనట్లు మీడియాకు తెలిపారు. వరుసగా నాల్గవ సారి కూడా కోటేశ్వరరావు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో ఉన్న జూనియర్ కాలేజీల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని, పెండింగ్ స్కాలర్‌షిప్, మిక్స్‌డ్ ఆక్యుపెన్సీ, ఫైర్ సేఫ్టీ ఇతర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు సానుకూలంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.

## శివాలయంలో అన్నదానం



**చుంచుపల్లి, మార్చి 9 - (ప్రభాతవార్త):** మండలంలోని పెనగడప పంచాయతీలో అంబేద్కర్‌నగర్‌లో ఉన్న శ్రీశ్రీశ్రీ వాయులింగేశ్వర స్వామి దేవాలయంలో శివరాత్రి సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల అధ్యక్షుడు జిదుల రాజేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు నరేష్, శ్రీను, శంకర్, రామకృష్ణ, నాగరాజు, ఎస్.శ్రీను, నవీన్, శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

## సమస్యలపై ఎమ్మెల్యే జారెకు వినతి

**చంద్రుగొండ, మార్చి 9 - (ప్రభాతవార్త):** మండలంలోని



ముస్లింల సమస్యలపై ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు ప్రభుత్వ ఖాజీ ఎండీ షబ్బీర్ హుస్సేన్ వినతి పత్రం అందించారు. దమ్మపేటలో శనివారం ఎమ్మెల్యేను కలిసిన ఆయన ఖబరస్తాన్‌కు ప్రహరీగోడ నిర్మాణం, షాదీఖాన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. ఎమ్మెల్యే సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ మైనార్టీ నాయకులు ఫజల్ భక్ష్, ఎండీ అన్వర్, నాగుల్‌మీరా, యాకూబ్, అల్తాఫ్, అశ్రఫ్, కమల్‌షా పాల్గొన్నారు.

## కుష్టువ్యాధిపై సర్వే ఉద్యమంలా చేయండి

**చంద్రుగొండ, మార్చి 9 - (ప్రభాతవార్త):** కుష్టువ్యాధిపై



సర్వే ఉద్యమంలా చేయాలని డీపీఎంవో వెంకటేశ్వరరావు ఆశా వర్కర్లకు సూచించారు. మండల కేంద్రమైన చంద్రుగొండలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని శనివారం ఆశావర్కర్లకు కుష్టువ్యాధిపై సర్వే విధానంపై అవగాహన కల్పించారు. ఈ నెల 11 నుంచి 24వ తేదీ వరకు మండలంలోని ప్రతీ గ్రామంలో ఇంటింటికీ వెళ్లి సర్వే చేయాల్సి ఉంటుందన్నారు. కుష్టువ్యాధి లక్షణాలు, వాటిని నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో ఎదురయ్యే పరిణామాలపై ఆయన వివరించారు. కుష్టువ్యాధిని ప్రాథమిక దశలో మందులతోనే నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకట్ ప్రకాష్, డాక్టర్ కనకం తనూజ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నామాను కలిసిన కొల్లు పద్మ



**లక్ష్మీదేవిపల్లి, మార్చి 9 - (ప్రభాతవార్త):** ఎంపీగా మళ్లీ నామా నాగేశ్వరరావునే నిర్ణయించినందుకు కేసీఆర్‌కు ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షురాలు, శ్రీనగర్‌కాలనీ సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మ దంపతులు అభినందనలు తెలిపారు. ఖమ్మంలో ఎంపీ నామా నాగేశ్వరరావు ఇంట్లో మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## సీతంపేట చెరువు సొసైటీ రద్దు చేయాలి



**కొత్తగూడెం, మార్చి 9 - (ప్రభాతవార్త):** సుజాతనగర్ మండల పరిధిలోని సీతంపేట గ్రామంలో ఉన్న చెరువు, ఊరచెరువు, భాస్కర్ నాయక్ కుంటలలో నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన చేపల సొసైటీలను వెంటనే రద్దు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానికులతో కలిసి ఎర్ర చెరువును సందర్శించారు. ఏ ప్రాంతంలో అయినా చెరువు సొసైటీ ఏర్పాటు చేయాలంటే ముందుగా డప్పు చాటింపు ద్వారా గ్రామసభ వివరాలు ప్రజలందరికీ వివరించి గ్రామసభ నిర్వహించి సదరు గ్రామసభలో 1/3 ప్రజలు పాల్గొనేలా చూడాలని, గతంలో చేపలు పడుతున్న వారికి కూడా సమాచారం ఇవ్వాలని అన్నారు. కానీ అందుకు విరుద్ధంగా ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదని, వెంటనే ఈ సొసైటీని రద్దు చేయాలని అన్నారు. తడికమళ్ల దిలీప్, మురిపిటి నాగయ్య, భాగం శేషభూషణం, మంద రాజు, దొడినడ భూషయ్య, అంకిశెట్టి రామకృష్ణ పాల్గొన్నారు.

## మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

**కొత్తగూడెం, మార్చి 9 - (ప్రభాతవార్త):**



ఈ నెల 16వ తేదీన కొత్తగూడెంలో జరిగే మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదుగు జోగారావు అన్నారు. హైదరాబాద్‌లోని మినిర్వా హోటల్‌లో మాదిగ జేఏసీ వ్యవస్థాపకుడు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి, సంఘం ముఖ్య నాయకులతో జరిగిన సమావేశంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ సాధనే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఈ నెల 10వ తేదీ నుంచి జరగనునన మాదిగల ఆత్మీయ సమ్మేళనాలు జయప్రదం చేయాలని సూచించారన్నారు. కొత్తగూడెం బస్టాండ్ సమీపంలో ఉన్న ప్రకృతి ఆశ్రమంలో ఈ నెల 16వ తేదీ శనివారం సాయంత్రం నాలుగు గంటలకు డాక్టర్ పిడమర్తి రవి ముఖ్య అతిథిగా పాల్గొనే ఈ మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నక్కా మహేష్, గద్దల రమేష్, బోరెల్లి సురేష్, నగేష్‌లు పాల్గొన్నారు.

# వ్యాపార, వాణిజ్య వర్గాల అభ్యున్నతికి బీజేపీ కట్టుబడి ఉంది

**- పాల్వంచ వ్యాపారస్తులతో**

**బీజేపీ నేత వినోద్‌రావు సమావేశం**





*పాల్వంచ, మార్చి 9 - ప్రభాతవార్త:* పారిశ్రామిక, వాణిజ్య కేంద్రంగా పాల్వంచ అభివృద్ధి చెందడంలో వ్యాపారుల పాత్ర అమూల్య మైందని ఖమ్మం జిల్లా బీజేపీ పార్లమెంట్ నాయకుడు తాండ్ర వినోద్‌రావు అన్నారు. మోడీ ప్రభుత్వంలోని బీజేఈ ప్రభుత్వం వ్యాపార, వాణిజ్య వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉందని అన్నారు. పాల్వంచలోని పట్టణ వ్యాపారస్తులను వినోద్‌రావు శనివారం మర్యాద పూర్వకంగా కలసుకొని వారి సమస్యలను సావధానంగా విన్నారు. వాటి పరిష్కారంలో తనవంతు పాత్ర పోషిస్తానని అన్నారు. పాత విజయభాస్కర్ హోటల్ లైన్‌లో ఉన్న బీసీ సంఘం నాయకులతో కూడా ఆయన సమావేశమయ్యారు. బీసీ కులాలకు సంబంధించిన సమస్యలను స్థానిక బీసీ నాయకులు వినోదరావుకు తెలిపారు. ఈసమస్యలన్నీ కూడా పరిష్కారం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. పట్టణంలోని గట్టాయిగూడెంలో ఉన్న అయ్యగార్ల సంఘం సభ్యులు వింజమూరి మురళీకృష్ణమాచార్యులు, వేణుకుమార్ ఆచార్యులు, ఎస్‌వీ గోపాలాచార్యులు ఆధ్వర్యంలో అయ్యగార్లతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. పర్యటనలో భాగంగా శాస్త్రీ నగర్‌లో ఉన్న భజనమందిర్ రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు స్థానిక బీజేపీ నాయకులు, బీజేపీ నాయకులు పొనిశెట్టి వెంకటేశ్వర్లు, మాలోత్ ప్రశాంత్ నాయక్, పాపావత్ నరేందర్, బియ్యాన్ని విజయ్, రవికిరణ్, మాదారపు లక్ష్మణ్ పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డి జిల్లా పర్యటనను జయప్రదం చేయండి :కొత్వాల



*పాల్వంచ, మార్చి 9 - ప్రభాతవార్త:* తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డి ఈనెల 11వతేదీన సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యటించనున్నారని, కాంగ్రెస్ పార్టీ, అనుబంధ సంఘాల కార్యకర్తలు, ప్రజలు భారీసంఖ్యలో హాజరై పర్యటనను జయప్రదం చేయాలని ఉమ్మడి ఖమ్మంజిల్లా డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక అయ్యప్పనగర్‌లోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉదయం భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామివారిని దర్శించుకొని పూజలు చేస్తారని, అనంతరం మిథిలా స్టేడియంలో అధికారులతో సమీక్షా సమావేశం, సభలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభిస్తారని అన్నారు. మద్యాహ్నం 3.30 గంటలకు మణుగూరులో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారని అన్నారు. సభలో జిల్లాకు చెందిన మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా ఇంచార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారన్నారు. సీఎం హోదాలో తొలిసారిగా రేవంత్‌రెడ్డి రానున్నారని, ప్రజలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలకాలని కొత్వాల కోరారు. ఈ సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాలె జానకీరెడ్డి, మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, నూకల రంగారావు, కొండం వెంకన్న, బద్ది కిషోర్, భట్టు మురళి, బాలినేని నాగేశ్వరరావు, సందుపట్ల శ్రీనివాసరెడ్డి, బత్తుల వెంకటేశ్వర్లు, చాంద్‌పాషా, ధర్మసోత్ ఉపేందర్ నాయక్, గిరిప్రసాద్, ఆవుల మధు, కందుకూరి రాము, దారా చిరంజీవి, స్వాతిరెడ్డి, లక్ష్మిరెడ్డి, నర్సింహారావు, నాగిరెడ్డి, సామా వెంకటరెడ్డి, పులి సత్యనారాయణ, కొమ్మరాజు విజయ్, వజ్జల రాము, గండు భరత్, నవభారత్ కోటి, సూర్య కిరణ్‌లు పాల్గొన్నారు.

# హెచ్‌పీ గ్యాస్ వినియోగదారులందరూ ఈ-కేవైసీ చేయించుకోవాలి



*పాల్వంచ అర్బన్, ప్రభాతవార్త:* కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన హెచ్‌పీసీఎల్, తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల అధికారుల ఆదేశాల ప్రకారం ప్రతీ గ్యాస్ వినియోగ దారుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే సబ్సిడీలు పొందేందుకు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని పాల్వంచ హెచ్‌పీ గ్యాస్ మేనేజర్ అనంతుల లక్ష్మినారాయణ అన్నారు. తమ కార్యాలయం నుంచి వచ్చే గ్యాస్ డెలివరీ బాయ్స్ మీ ఇంటి వద్దనే ఈకేవైసీ చేసి గ్యాస్ పైప్ తీసుకోవాలని, 2019కి ముందు గ్యాస్ కనెక్షన్ తీసుకున్న వారు ఐదు సంవత్సరాలు దాటిన వారు అందరికీ రూ.190 తీసుకొని పైప్ మార్చి మీ గ్యాస్ నంబర్‌కు హెచ్‌పీసీఎల్ ప్యాకేజీలో పైప్‌లైన్‌ని అప్‌డేట్ చేయబడుతుందని అన్నారు. ఏదైనా కారణం చేతనైనా మీ ఇంటి వద్ద ఈ కేవైసీ కాకపోతే అట్టివారు గ్యాస్ ఆఫీస్‌కు వచ్చినచో ఈకేవైసీ చేయబడుతుందని, ఒకవేళ పైప్ తీసుకొని 5 సంవత్సరాలు కాక ముందు వినియోగానికి పనికిరాకుండా ఉన్న దానిని తీసి కొతనత సురక్ష పైప్ తీసుకొని బిగించుకోవాలని అన్నారు. ఇలా తనిఖీ చేసినందుకు ఛార్జి రూ.236, సురక్ష పైప్ కొత్తది బిగించినందుకు రూ.190 తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈకేవైసీ చేయించుకొని అర్హత కలిగిన వారు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా రూ.500 లకు గ్యాస్ సిలిండర్ పొందగలరని చెప్పారు. ఈ నెల 31వ తేదీ వరకు ఈ అవకాశం ఉందని అన్నారు.

## శివభక్తులకు అన్నదానం ఎంతో పవిత్రం



*పాల్వంచ, మార్చి 9 - ప్రభాతవార్త:* ఉపవాస దీక్షలో ఉన్న శివభక్తులకు అన్నదానం ఎంతో పవిత్రమైందని డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచలోని అయ్యప్పస్వామి దేవాలయం ప్రాంగణంలోని శివాలయంలో శనివారం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు ఆయన శివాల యంలో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి బృందా వనం నర్సింహమూర్తి, ఎన్‌పీ మూర్తి, యర్రంశెట్టి ముత్తయ్య, నాసరయ్య, నాగరాజు, యర్రంశెట్టి మధు, రామారావు, చెరుకూరి పార్వతి, కందుకూరి రాము, వజ్జల రాము, దారా చిరంజీవి, పులి సత్యనారాయణలు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజును కలిసిన బీఆర్ఎస్ నేతలు



*లక్ష్మీదేవిపల్లి, మార్చి 9 - ప్రభాతవార్త:* రాజ్యసభ సభ్యునిగా రెండవసారి ఎన్నికైన వద్దిరాజు రవిచంద్రను బీఆర్ఎస్ మండల నాయకులు మార్యద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చాలు అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ కొల్లు పద్మ, కనకుంట్ల శ్రీనివాస్, కేకే, పోస్టాఫీస్ వాసు, తలుగు అశోక్, బొమ్మిడి శ్రీకాంత్, మ ఉన్న, ఈశ్వర్, బుడ్డి తదితరులు పాల్గొన్నారు.




## పేద విద్యార్థినికి ఉన్నత చదువుల కోసం చేయూత



*పాల్వంచ అర్బన్, మార్చి 9 - ప్రభాతవార్త:* పేద విద్యార్థినికి ఉన్నత చదువుల కోసం సీపీఐ పాల్వంచ పట్టణ కార్యదర్శి, ఎనిమిదో వార్డు మాజీ కౌన్సిలర్ అడుసుమల్లి సాయిబాబు ముందుకొచ్చారు. మాచినపల్లి రాము జ్ఞాపకార్థం రూ.10 వేల నగదును అందించారు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి... పట్టణంలోని రాంనగర్ ప్రాంతానికి చెందిన ఎస్‌కే సైదాబీ కుమార్తె సమీరా బాసర త్రిపుల్ ఐఐటీలో రెండవ సంవత్సరం చదువుతోంది. అయితే నిరుపేద కుటుంబం కావడంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్న విషయం తెలుసుకున్న సాయిబాబు ఆర్థిక సాయం చేసేందుకు ముందుకొచ్చారు. నాలుగు సంవత్సరాల వరకు ఏడాదికి రూ.10 వేల చొప్పున అందజేస్తానని హామీ ఇచ్చారు. సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్‌రావు చేతుల మీదుగా శనివారం రూ.10 వేలు నగదును అందించారు. పేద విద్యార్థుల చదువుల కోసం ముందుకొచ్చి సాయం చేస్తున్న సాయిబాబును ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో దుగ్గిరాల సుధాకర్, ఇట్టి వెంకట్రావ్, మన్యం వెంకన్న, వనపర్ల జకరయ్య, లింగం సత్యనారాయణ, కొత్త సురేష్, గాలి పద్మ, భాను, దాసరి లక్ష్మి, సైదాబీ, హసీనాబీ తదితరులు పాల్గొన్నారు.

## ఆటోడ్రైవర్ కుటుంబానికి అండగా యూనియన్



*పాల్వంచ అర్బన్, మార్చి 9 - ప్రభాతవార్త:* రోజూ ఆటో నడిపితేనే వారికి ఇల్లు గడుస్తుంది... ఆటో కిస్తీలతో పాటు ఇంట్లో ఖర్చులు, పిల్లల చదువులు ఇలా అన్ని రకాల ఖర్చులను వారు ఆటో నడిపితేనే తీరుస్తారు... అలాంటి ఆటోడ్రైవర్లు తమ తోటి డ్రైవర్ కుటుంబానికి కష్టం వచ్చిందని ముందుకొచ్చి బాసటగా నిలిచారు. మానవత్వంతో ఆలోచించి తమ శక్తికి మించి మరీ సాయం చేశారు. అందరిచేత శబాష్ అనిపించుకుంటున్నారు. పాల్వంచ దమ్మపేట సెంటర్ శ్రీశ్రీనివాస ఆటో యూనియన్ సభ్యుడైన ఆటో డ్రైవర్ వి.వెంకటేశ్వర్లు అలియాస్ బొబ్బిలి ఈ నెల 8వ తేదీన మరణించాడు. కుటుంబ పెద్దదిక్కును కోల్పోయిన కుటుంబం తీవ్ర ఇబ్బందులలో ఉండటంతో ఆటో యూనియన్ ప్రెసిడెంట్ చెన్నూరి రాము, ఆటో యూనియన్ సభ్యులందరూ కలిసి యూనియన్ తరపున రూ.10 వేలు ఆర్థిక సాయం చేశారు. ఈకార్యక్రమంలో కొచ్చెర్ల శ్యాం, మురళీ, పాపారావు, నాగేశ్వరరావు, సన్నీ, పత్తిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## శైవదేవాలయాల్లో అన్నదానం



*పాల్వంచ, మార్చి 9 - ప్రభాతవార్త:* శనివారం పాల్వంచలోని అన్ని శైవక్షేత్రాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చింతలచెరువు కట్ట వద్ద ఉన్న శ్రీ ఆత్మలింగేశ్వర స్వామి దేవాలయంలో, శ్రీనివాసకాలనీ సోమలింగేశ్వర స్వామి దేవాలయం, బొల్లోరుగూడెం శ్రీలలిత కామేశ్వరి దేవాలయం, గట్టాయిగూడెంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

# కమనీయం.. రమణీయం..





**- వైభవోపేతంగా శివపార్వతుల కల్యాణం**
**- కనులారా చూసి తరించిన భక్తజనం**
**- జాగరణతో తరించి పులకించిన జిల్లా ప్రజలు**

**కొత్తగూడెం, మార్చి 9 – ప్రభాతవార్త:** 'కమనీయం... రమణీయం...వైభవోపేతంగా శివపార్వతుల కళ్యాణ క్రతువు జరిగింది... మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రమైన కొత్తగూడెం ఎంజీరోడ్‌లోని శ్రీవిజయవిఘ్నేశ్వర స్వామి దేవస్థానం శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి ఆలయంలో కన్నుల పండువగా స్వామివారి కళ్యాణ క్రతువు జరిగింది... ఉదయం నుంచి సాయంత్రం వరకు స్వామివారి దర్శనం, ప్రత్యేక అర్చనలు, అభిషేకాల్లో మునిగితేలిన భక్తజనం శుక్రవారం రాత్రి నుంచి అర్ధరాత్రి వరకు జరిగిన కళ్యాణ క్రతువును కనులారా తిలకించి తరించిపోయారు... శివరాత్రి నాడు ఉపవాస దీక్షతో జాగరణ చేయడం వల్ల ఎంతో పుణ్యఫలం వస్తుందని భక్తులు భావించి జాగరణ దీక్ష చేపట్టారు. రాత్రంతా జాగరణ చేసి తరించిపోయారు. భక్తిభావంతో స్వామివారి కళ్యాణ క్రతువులో పాల్గొన్నారు.

అర్చకులు, వేద పండితులు శాస్త్రోక్తంగా స్వామివారి కళ్యాణాన్ని జరిపించారు. పరమశివుడిని పెండ్లి కుమారుడిగా, పార్వతిదేవి, గంగమ్మలను పెండ్లి కుమార్తెలుగా అలంకరించి పెండ్లిపీటలపై కూర్చోబెట్టారు. ప్రత్యేక అలంకరణలో స్వామివారి, అమ్మవార్లు ఎంతో అందంగా కనిపించారు. వేద మంత్రాల నడుమ అర్చకులు స్వామివారి, అమ్మవార్ల తలపై జీలకర్రబెల్లం పెట్టగా దేవాదిదేవతలు స్వర్గలోకం నుంచి దీవెనలు కురిపించినట్లు ఆ ఘట్టం అందరికీ కళ్లెదుట సాక్షాత్కరించేలా పులకింపజేసింది. స్వామివారు అమ్మవార్ల మెడలో తాళి కట్టగా వేద పండితులు ప్రత్యేక పూజలతో తలంబ్రాలు పోశారు. స్వర్గలోకంలో జరిగే వివాహ వేడుక ఒక్కసారిగా తమ కళ్లెదుట జరిగిందని, కనులారా ఈ వేడుకను తిలకించిన భక్తజనం ఆనందం వ్యక్తం చేశారు. కళ్యాణ పీటలపై ఉన్న స్వామివారు, అమ్మవార్లను దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం వారికి తీర్థప్రసాదాలు అందించారు. ఆలయ ఈవో సులోచన దంపతులు పీటలపై కూర్చొని స్వామివారి కళ్యాణాన్ని జరిపించారు.

# శరవేగంగా ప్రజాదీవెన సభ ఏర్పాట్లు



**- పరిశీలించిన జిల్లా ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**పినపాక నియోజకవర్గం, ప్రభాతవార్త, మార్చి09 :** ఈ నెల 11న మణుగూరులో నిర్వహించనున్న ప్రజాదీవెన బహిరంగ సభ ఏర్పాట్లు శరవేగంగా కొనసాగుతున్నాయి. అన్ని శాఖల సమన్వయంతో జిల్లా యంత్రాగం ఒక్క రోజు ముందుగానే ఏర్పాట్లును పూర్తి చేయాలనే లక్ష్యంతో నిరంతరం శ్రమిస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించబోయే సభావేదిక ఏర్పాట్లకు సభాస్థలి వద్ద పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. సభకు హాజరయ్యే ప్రజలు, అభిమానులకోసం గ్యాలరీల ఏర్పాటుపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. సభకు వచ్చే వీవీపీల కోసం ప్రత్యేకంగా వాహన పార్కింగ్ తదితర అంశాలపై పోలీస్ శాఖ సూచనల మేరకు భద్రతా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రజాదీవెన విజయవంతం కావాలనే లక్ష్యంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు సభాస్థలి ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధకనబరుస్తున్నారు. శనివారం భద్రాద్రి జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పోదెం వీరయ్య, జిల్లాలోని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్లచంద్రశేఖర్, మాజీ డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్‌చార్జి తుంబూరి దయాకర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చందాలింగయ్య, డీసీసీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్యతో పాటు పలువురు కీలక నేతలు ప్రజాదీవెన సభ ఏర్పాట్లను పరిశీలించి స్థానికంగా ఏర్పాట్లలో ఉన్న అధికారులకు పలు సూచనలు చేశారు. వీరితో పాటు స్థానికంగా కాంగ్రెస్ ప్రభుత్వ ఫలాలను అందుకుంటున్న ప్రజలను సభకు తరలించేందుకు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్న నేతలు కాటిబోయిన నాగేశ్వరరావు, చందా సంతోష్‌కుమార్, పీరినాకి నవీన్, సామా శ్రీనివాసరెడ్డి, గణేష్‌రెడ్డి, కేవీ రావు, పుచ్చకాయల శంకర్, వి.కృష్ణంరాజు, తిరుమలేష్, తరుణ్‌రెడ్డి, బల్లెం సురేష్, నిట్టా జీవరత్నం, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలు ప్రజాదీవెన ఏర్పాట్లను పరిశీలించారు.

# నిరుద్యోగ యువతకు స్కిల్ డవలప్‌మెంట్ ట్రైనింగ్



**- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి09 :** సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో నిరుద్యోగ యువతకు స్కిల్ డవలప్‌మెంట్ కోర్సులు ట్రైనింగ్ ఇవ్వనున్నట్లు ఏరియా జీఎం దుర్గం రామచందర్ తెలిపారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. కేంద్రప్రభుత్వ రీజనల్ డైరెక్టర్ ఆఫ్ స్కిల్‌డవలప్‌మెంట్ అండ్ ఎంటర్‌ప్రీన్యూర్షిప్ తెలంగాణ స్టేట్ మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డవలప్‌మెంట్ ఎంటర్‌ప్రీన్యూర్షిప్ సహకారంతో 38 వృత్తి శిక్షణ కోర్సుల్లో శిక్షణ ఇవ్వబడుతుందని అన్నారు. కాస్మోటాలజీ(మహిళలు), డ్రోన్, సోలార్, సెల్ టెక్నీషియన్స్, టూవీలర్ మెకానిక్, ఆర్క్ అండ్ గ్యాస్ వెల్డింగ్, కంప్యూటర్ డీటీపీ, ఇంటర్నెట్ ఆఫ్ థింకింగ్ కోర్సులతో పాటు 38కోర్సులలో ఉచితంగా ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందులో కాస్మోటిక్ కోర్సుకు ఎలాంటి విద్యార్హత అవసరం లేదని, ఇతర కోర్సులకు డిగ్రీ, డిప్లొమ, ఐటీఐ, టెన్త్ పాసై ఉండాలన్నారు. ప్రతిఒక్క బ్యాచ్‌లో 20మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, మణుగూరు ఏరియాకు చెందిన 18 నుంచి 42 ఏళ్ల వయస్సుగల నిరుద్యోగ యువతీయువకులు ఆన్‌లైన్‌లో ఎస్‌సీసీఎల్ వెబ్‌సైట్ ద్వారా ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 15లోపు ధరఖాస్తు చేసుకొని సర్టిఫికెట్లు జిరాక్స్ కాపీలతో పాటు ఏరియాలోని ఎంవీటీసీ కార్యాలయంలో అందజేయాలని తెలిపారు.

# 12న లబ్దిదారులకు ప్లాట్లు పంపిణీ

**- స్థలాన్ని పరిశీలించిన చైర్‌పర్సన్ సీతాలక్ష్మీ**



**కొత్తగూడెం, మార్చి 9 – ప్రభాతవార్త:** మున్సిపాలిటీ పరిధిలోని 36వ వార్డులలో అర్హులైన నిరుపేదలకు ప్లాట్లను అందజేసేందుకు కార్యాచరణ సిద్ధం చేశామని, ఈ నెల 12వ తేదీన ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్లాట్లు పంపిణీ చేయనున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ అన్నారు. శనివారం లబ్దిదారులకు కేటాయించిన స్థలాన్ని మున్సిపల్ కౌన్సిల్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో ఆమె పరిశీలించారు. లబ్దిదారులకు కేటాయించేందుకు ప్లాట్లను సిద్ధం చేశామని, ప్లాట్ల నంబర్లు కేటాయింపు పూర్తి అయిందని అన్నారు. ఈ నెల 12వ తేదీన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేతుల మీదుగా లబ్దిదారులకు ప్లాట్లు అందజేయడం జరుగుతుందని, ప్లాట్లు పొందిన వారు ఆరు నెలల్లో ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని కోరారు. మంగళవారం ఉదయం 8 గంటలకు లబ్దిదారులు ఈ ప్రాంతానికి చేరుకోవాలని, ఒక పండుగ వాతావరణంలో లబ్దిదారులకు ప్లాట్లను అందజేస్తామని కోరారు. పాత కొత్తగూడెంలోని ప్రభుత్వ స్థలంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 807 మంది నిరుపేదలకు కలెక్టర్ ఆధ్వర్యంలో పారదర్శకంగా డ్రా నిర్వహించి ఎంపిక జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సాహెరాబేగం, గుమ్మడెల్లి కళ్యాణి, కేశంశెట్టి సుజాత, వేముల ప్రసాద్‌బాబు, కొడగాని పరమేష్ యాదవ్, బోయిన విజయ్‌కుమార్, పోలోజు సత్యనారాయణచారి, కోలాపురి ధర్మరాజు, యరమల శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్, సీపీఐ నాయకులుపాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందడుగు వేయాలి

**- సింగరేణి సేవాభవన్ ప్రారంభోత్సవంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్**

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి09 :**



మహిళలు అన్ని రంగాల్లో ముందడుగు వేయాలని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియా పీవీకాలనీలో రూ.11లక్షల వ్యయంతో నిర్మించిన సింగరేణి సేవాభవన్‌ను ప్రారంభించి మాట్లాడారు. మహిళలు ఆర్థిక స్వావలంభన దిశగా ఎదగాలని అన్నారు. ప్రత్యేకంగా యాజమాన్యం మణుగూరు ఏరియాలో సేవాభవన్‌ను ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. సింగరేణి సంస్థ యాజమాన్యం మహిళలకు అన్నివిధాలుగా తోడ్పాటునందిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు వి.కృష్ణయ్య, డి.వెంకటేశ్వర్లు, సలగల రమేష్, ఎస్.శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, డీవీఎస్ఎన్.ప్రవీణ్, ఏరియా కార్మిక సంఘాల నాయకులు వై.రాంగోపాల్. వి.కృష్ణంరాజు, సేవాసెక్రెటరీ షాకీరా తదితరులు పాల్గొన్నారు.

# రవన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

**-సిపిఐఎంఎల్ మాస్‌లైన్**

**కార్పోరేషన్, మార్చి9, ప్రభాతవార్త:-**
సిపిఐఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోదావరి లోయ ప్రతిఘటన పోరాటయోధుడు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న 8వవర్ధంతి సభ నగరంలో నాలుగు డివిజన్లలో నిర్వహించడం జరిగింది. ఈ సభను ఉద్దేశించి సిపిఎంఎల్‌మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.రామయ్య పాల్గొని మాట్లాడుతూ ఆదివాసుల విముక్తి కోసం ఆదివాసులకు భూమిపై హక్కు కల్పించడం కోసం 40సంవత్సరాలు అజ్ఞాత జీవితంలో అనేక పోరాటాలు నిర్వహించిన గొప్ప విప్లవ యోధుడు కామ్రేడ్ రవన్న అడివి ఉద్యమాన్ని మైదాన ప్రాంత ఉద్యమాన్ని సమన్వయం పరుస్తూ పేద ప్రజల విముక్తి కోసం తమ రక్తాన్ని ధారబోసినటువంటి గొప్ప వ్యక్తి కమిటి రవన్న అన్నారు. కార్యవర్గ పోరాటాలు కూడా కార్మికుల



శ్రమను ఏవిధంగా పెట్టుబడిదారులను దోచుకుంటారో విషయాలను సంక్షిప్తంగా కార్యక ర్తలకు చెప్పి వాళ్ల కూడా చైతన్యంపరిచినటువంటి గొప్ప వ్యక్తి రవన్న అన్నారు. రవన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలంటే సిపిఎంఎల్‌మాస్‌లైన్ ప్రజా ఉద్యమాల ద్వారానే కార్మిక వర్గ పోరాటల ద్వారానే ఈ వ్యవస్థ మార్పు చెందుతుందన్నారు. దీని కోసం ప్రతికార్యకర్త ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేయాలనా న్నరు. ఈ కార్యక్ర మంలో సిపిఐఎంఎల్ మాస్‌లైన్ ఖమ్మంజిల్లా నాయకులు కె.శ్రీనివాసులు, పార్టీ టౌన్ నాయకులు చిలుకల నరసింహారావు, రాచబంటిరవి, ములకలపల్లి లక్ష్మీనారాయణ, బొమ్మకంటి రమేష్, శ్రీను, వెంకన్న, చంద్రం పాల్గొన్నారు.






## డిప్యూటీ సీఎంను కలిసిన డ్రైవర్ల సంఘం సభ్యులు

**ఖమ్మం జిల్లా, మార్చి09, ప్రభాతవార్త:-**
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను శుక్రవారం తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం సభ్యులు ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలుసుకొని, అభినందనలు ప్రకటించారు. తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు యండి.అబ్దుల్ హకీమ్ ఆధ్వర్యంలో సంఘం సభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కలుసుకొని పుష్పగుచ్ఛాలు అందించి ఆయనకు శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఖమ్మం ఉమ్మడి జిల్లా తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం అధ్యక్షుడు యం.డి అబ్దుల్ హకీతమ్ ఉపముఖ్యమంత్రి భట్టికు సంఘ సభ్యులను పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఎండి.అబ్దుల్ హకీమ్‌తో పాటు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి టి.పంతులు, అసోసియేటెడ్ అధ్యక్షుడు సుస్వేశ్వరరావు, ముఖ్య సలహాదారుడు ఎం.బాబురావు ఉన్నారు.



## విద్యతో పాటు క్రీడల్లోనూ ముందుండాలి

**అట్టహాసంగా న్యూవిజన్‌లో క్రీడోత్సవ వేడుకలు**

**విద్యావిభాగం, మార్చి9, ప్రభాతవార్త:**



విద్యతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు ముందుండాలని, మానిసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని లెఫ్టినెంట్ కల్నల్ నవీన్‌యాదవ్ పేర్కొన్నారు. న్యూవిజన్ పాఠశాలలో శనివారం క్రీడోత్స వ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. బాల్యంలో నేర్పిన ఏ పని అయిన త్వరగా ఒంటబడుతుందని అందులో ఆటలు అతి ముఖ్యమైనవని వారు తెలియజేశారు. నిరంతరం పాఠాలు పరీక్షలతో పోటిపడుతూ ఒత్తిడికి గురయ్యే విద్యార్థులు మానసిక ఉల్లాసం కోసం ఆటల్లోనూ ముందు వరసలో ఉండాలన్నారు. ఈ సందర్భంగా న్యూవిజన్ విద్యాసంస్థల చైర్మన్ సిహెచ్ జికె.ప్రసాద్ మాట్లాడుతూ ప్రైమరీ హైస్కూల్, ఫౌండేషన్ విభాగాల్లోని విద్యార్థులకు విడుతల వారిగా ప్రతి సంవత్స రం ప్రత్యేకంగా ఆటల పోటీలు నిర్వహిస్తామని, ప్రతి విద్యార్థి పాల్గొనేలా చూస్తున్నామని తెలిపారు. ఈ సంవత్స రం దాదాపు వెయ్యికి పైగా విద్యార్థులు బహుమతులు అందుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ సి.హెచ్. కార్తిక్, ఫైనాన్స్ డైరెక్టర్ సి.హెచ్.గోపిచంద్ ప్రిన్సి పాల్ ఎండి. అబద్‌అలీ, కె.వి.మైఖెల్, మాధవి, శ్రీలేఖ పలువురు ఉపాధ్యాయులు, ఉపాధా ్యయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## కార్పొరేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**కార్పొరేషన్, మార్చి9, ప్రభాతవార్త:-**
ఖమ్మం మున్సి పల్ కార్పొరేషన్ ఆద్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్స వం బంజారా భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మంనగర మేయర్ పునకొల్లు నీరజ పాల్గొని మాట్లాడుతూ ముందుగా మహిళా దినోత్స వ శుభాకాంక్షలు తెలిపారు. నేటి సమాజంలో మహిళ యొక్క ప్రాముఖ్యత మహిళల పాత్ర అన్నిరంగాల్లో ఎలా రాణించాలో వివరించారు. మహిళలు పురుషులకు ధీటుగా సంపాదన, ఉపాధి కల్పన ఉండాలని అన్నారు. నెలకు వచ్చే సంపాదన ఇద్దరు కష్టపడితేనే మన పిల్లల చదువులకు కోరికలు నేరవేరాలి కనుక



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని బాలికలు చదువుల్లో రాణించాలన్నారు. అనంతరం మున్సి పల్ మహిళ కార్మికులకు మెప్మా సిబ్బందిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏవో గుత్తా జెడ్పిసూపరిటెండెంట్ శ్రీదేవి, మెప్మా టిఎంసి సుజాత, ఎన్విరాన్మెంట్ ఏఈ శ్రీనివాస్, సిఓలు జవాన్లు, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి బక్కాజడ్సన్ మేనిఫెస్టో విడుదల

**ఎమ్మెల్సీఎన్నికల్లో గెలిపించాలని జడ్సన్ విజ్ఞప్తి**



**ఖమ్మం, ప్రబాతవార్త:**
ఖమ్మం నల్గొండ వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీని బలపరుస్తున్న ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్స్ అభ్యర్థి బక్కాజడ్సన్ తన మ్యానిఫెస్టోను విడుదల చేశారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేటి తెలంగాణలో రాజకీయపార్టీలు సిండికేట్‌గా మారాయని ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా తన మ్యానిఫెస్టో రూపొందించామని త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి జరిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంగవైకల్యం తనకు ఉన్నప్పటికి ప్రజలకు సేవాచేయాలన్నా దృడసంకల్పంతో ప్రజల పక్షాన వినిపించే గొంతుకగా తనను అత్యధిక మెజార్టీతో మొదటి ప్రాదాన్యత ఓటు వేసి అఖండ విజయాన్ని చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. నానాటికి రాజకీయ కలుషిత పెరిగిపోతుందని ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక యువత పెడదారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందరికి విద్య ఉద్యోగ అవకాశాలు సామాజిక భద్రత పేదవాడికి అవసరమైన కూడు, గూడు నీడ వంటి సౌకర్యాలను కల్పించాల్సి న బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నప్పటికి వాటిని విస్మరించుచున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పట్టభద్రుల ఆకాంక్షకు అనుగుణంగా చీకటిపై తను నిత్యం పోరాటం చేస్తూనే ఉన్నారని ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తనను రూపొ ందించిన మ్యానిఫెస్టో ప్రజలకు ఆమోద యోగ్యంగా ఆకర్షణగా ప్రజా సమస్యల పరిష్కారం దిశగా ఉన్నాయన్నారు. తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఆర్టిఐ కార్యకర్త కోయిని వెంకన్న, సామాజిక కార్యకర్తలు జె.రామనాథము, సుమన్, ఐఎన్‌టియుసి మెడికల్ వింగు నాయకులు కెవిరామారావు, సామాజిక కార్యకర్తలు బి.రాము, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

**కార్పొరేషన్, మార్చి9, ప్రభాతవార్త:**



1985.85టిటిసి బ్యాచ్ మేట్స్ ఆత్మీయ సమ్మేళనం స్దానిక మినర్వ హోటల్ నందు జరిగింది. పూర్వ విద్యార్థులు అందరూ అపా ్యయత అనురాగాలను పంచుకుని ఆనందించారు. ప్రతి ఏటా ఫిబ్రవరిలో అందరూ కలిసి సమావేశం ఏర్పాటు చేసుకోవాలనుకున్నారు. ఈ కార్యక్రమంలో రాకం శ్యామ్‌బాబు, కత్తి నెహ్రు, రవీందర్‌రెడ్డి, టిపిటిఎఫ్ సెక్రటరీ నాగిరెడ్డి, సీతారామారావు, భారతి, ఆశ్రీఫ్‌ఉన్నిసాబేగం, విమలలు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్‌బిఆర్క్ ఫలితాల్లో ఖమ్మం నారాయణ విజయభేరి

**విద్యావిభాగం, మార్చి9, ప్రభాతవార్త:**



జేఈఈ మెయిన్స్ పేపర్-2బిఆర్క్ ఫలితాల్లో మా కళాశాల విద్యార్ధి జాతీయ స్థాయిలో ఆల్‌ఇండియాలో అత్యధిక శాతం సాధించారని ఖమ్మంనారాయణ విద్యా సంస్థకోర్‌డిన్ వెంకటరెడ్డి తెలిపారు. బి.రిత ్వక్ 99.87, కె.అనూజ92.86, ఎన్.తన్మయి 90.86అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను కోర్ డిఎన్ వెంకటరెడ్డి, డిన్‌పాటి మాధవరావు, ప్రిన్సి పాల్ కళాశాల అద్యాపకులు విద్యార్ధులకు అభినందనలు తెలియజేశారు.




## సింగరేణి ఆస్పత్రిలో అదనపు గదులు ప్రారంభం



**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి09 :**
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఆస్పత్రిలో రూ.25లక్షల వ్యయంతో నిర్మించిన నూతన మెడికల్ స్టోర్స్ అదనపు గదుల ప్రాంగణాన్ని శనివారం ఏరియా జీఎం దుర్గం రామచందర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు వి.కృష్ణయ్య, డి.వెంకటేశ్వర్లు, సలగల రమేష్, డీవైసీఎంవో మేరీకుమారి, డాక్టర్ శేషగిరిరావు, డాక్టర్ రమణయ్య, ఎస్.శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, డీవీఎస్ఎన్.ప్రవీణ్, ఏరియా కార్మిక సంఘాల నాయకులు వై.రాంగోపాల్. వి.కృష్ణంరాజు పాల్గొన్నారు.

## జీరో పెండింగ్ ఫైల్స్ లక్ష్యంగా పనిచేయాలి

### మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్



**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి09 :**
జీరో పెండింగ్ ఫైల్స్ లక్ష్యంగా పనిచేయాలని మణుగూరుఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ అన్నారు. ఆయన శనివారం స్థానిక జీఎం కార్యాలయంలోని పర్సనల్ డిపార్ట్‌మెంట్ నందు వెల్ఫేర్ అధికారులు, పీవోఏలు, ఆయా డిపార్టుమెంట్ల మినిస్ట్రీయల్ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎలాంటి బిల్స్ పెండింగ్ ఉండవద్దన్నారు. ఉద్యోగుల జీతభత్యాల చెల్లింపు ప్రక్రియలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. సింగరేణి ఉద్యోగులకు సంబంధించిన అన్నిరకాల ప్రమోషన్లు, ట్రాన్స్‌ఫర్లు, క్యాడర్‌స్కీం, టైంబాండ్ తదితర స్కీంలను వెంటనే పరిష్కరించాలన్నారు. సమర్థవంతంగా అన్ని ఫైల్స్ వెంటనే క్లీయర్ చేయాలని ఈ నెల 30లోపు జీరో పెండింగ్ ఫైల్స్ ఉండాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సీనియర్ పీవో ఎస్.శ్రీనివాస్, మదార్‌సాహెబ్, అవినాష్, నరేష్, సూపరింటెండెంట్ వీరభద్రం, మధు, గురుప్రసాద్ పాల్గొన్నారు.

## మస్జిద్‌ను ప్రారంభించిన మత పెద్దలు



**కరకగూడెం,ప్రభాతవార్త:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలోని పద్మాపురం గ్రామంలో నూతనంగా నిర్మించుకున్న జామియా మజ్సిద్‌ను శనివారం ముస్లిం మత పద్దలు ప్రారంబించారు. ఈ కార్యక్రమానికి కరకగూడెం,మణుగూరు,పినపాక అశ్వాపురం,మంగపేట,తదితర మండలాలకు చెందిన ముస్లింలు పాల్గోని ప్రార్ధనలు చేశారు.

# ప్రజాదీవెన సభను దీవించండి

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య

### సభ విజయవంతానికి కృషి చేయండి

### పినపాక ఎమ్మెల్యే పాయం



**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి09 :**
ప్రజల దీవెనతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దీవించాలని కోరుతూ ఈ నెల 11న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో నిర్వహిస్తున్న ప్రజాదీవెన బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆకాంక్షిస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి జిల్లా పర్యటనను పురస్కరించుకుని మణుగూరులో నిర్వహించనున్న ప్రజాదీవెన సభ విజయవంతం కోసం పార్టీ శ్రేణులను, అభిమానులను సమాయత్తం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు గట్టి కృషి చేయాలని పిలుపునిస్తూ శనివారం స్థానిక హనుమాన్ గార్డెన్స్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిరంతరం శ్రమిస్తూ జనరంజక పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తొలిసారిగా సీఎం హోదాలో జిల్లాకు విచ్చేస్తున్న సందర్భంగా నిర్వహించబోయే బహిరంగ సభ చిరస్థాయిలో గుర్తుండి పోయేలా ఏర్పాట్లు చేస్తున్నమని అన్నారు. ఎన్నికలకు ముందు తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళ్తుందని అన్నారు. వంద రోజుల్లో అన్ని హామీలు అమలు చేసే దిశగా కృషి చేస్తున్నమని అందులో భాగంగానే అరవై రోజుల కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలకమైన నాలుగు పథకాల అమలుకు ఇప్పటికే ఆదేశాలు జారీ జరిగి అర్హులైన లబ్ధిదారులు ఫలాలు అందుకుంటున్నారని అన్నారు. ఆరుగ్యారంటీలలో కీలకమైన ఇందిరమ్మ ఇళ్లు పథకం కోసం అన్ని వర్గాల్లోని నిరుపేద నిరాశ్రయులు ఎంతో ఆశతో ఎదురిచూస్తున్న తరుణంలో పథకం ప్రారంభానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో శ్రీరాముడు కొలువైన భద్రాచలానికి వేధికగా ఎంచుకోవడం ఏజెన్సీ ప్రాంతా ప్రజలు చేసుకున్న పుణ్యమని అన్నారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్నో ఆకాంక్షలతో ప్రజలు ఆశించిన ప్రజా ప్రభుత్వాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీకి, గెలుపొందిన ఎమ్మెల్యేలకు అఖండ మెజార్టీ కట్టబెట్టిన సందర్భంగా వారి రుణం తీర్చుకునే దిశగా పాలన అందిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డికి ఈ సభ ద్వారా కృతజ్ఞతలు తెలుపాల్సిన అవసరం ఉందని అన్నారు. భద్రాద్రి జిల్లాలో తొలి ప్రజాదీవెన సభకు పినపాక నియోజకవర్గం వేధిక కావడం మూలంగా ఏజెన్సీ ప్రాంతానికి ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రాతినిధ్యం ఇచ్చినట్లు అయిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, జిల్లా ఇంచార్జ్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా ఎమ్మెల్యేలు హాజరవుతున్న నేపథ్యంలో భారీ జన సమీకరణ చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపు నిచ్చారు. ఈ విలేకర్ల సమావేశంలో డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, జిల్లా పార్టీ కో-ఆర్డినేటర్ కాటబోయిన నాగేశ్వరరావు, చందా సంతోష్‌కుమార్, పిరినాకి నవీన్, శివసైదులు, కేవీ రావు, సామా శ్రీనివాసరెడ్డి, పుచ్చకాయల శంకర్, దొబ్బల వెంకటప్పయ్య, నిట్టా జీవరత్నం, పొలమూరి రాజు, టి. సుబ్బారెడ్డి, కూచిపూడి బాబులు పాల్గొన్నారు.

## ప్రజాదీవెన సభను విజయవంతం చేయాలి

**అశ్వాపురం,మార్చి09,ప్రభాతవార్త.**
రేపు మణుగూరులో నిర్వహించే ప్రజాదీవెన సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య పిలుపునిచ్చారు.శనివారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపీపీ ముత్తినేని సుజాత హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాదీవెన సభకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తుమ్మల నాగేశ్వరరావు హాజరవుతున్నారని తెలిపారు.ప్రజాదీవెన సభలోనే ఇందిరమ్మ ఇండ్లు పథకం ప్రారంభిస్తారని మండలంనుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు వేలదిగా మధ్యాహ్నం 3గంటలకు ప్రభుత్వ ఐటీఐ మైదానానికి తరలి రావాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా మండల



పరిషత్ కో ఆప్షన్‌సభ్యులు షరీఫుద్దిన్ ఎస్‌కే ఖదీర్ మల్లెలమడుగు ఎంపీటీసీ బేతం రామకృష్ణ పార్టీ సీనియర్‌నాయకులు గాదె కేశవరెడ్డి ఓరుగంటి రమేష్‌బాబు ముత్తినేని శ్రీనివాసరారవు బట్టీలగుంపు మాజీ సర్పంచ్ బట్టా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి ప్రధాని మోడీ నినాదంతో ప్రచారం చేపట్టాలి



**అశ్వాపురం,మార్చి09,ప్రభాతవార్త.**
మరోసారి దేశప్రధాని నరేంద్రమోడీ నినాదంతో పార్లమెంటు ఎన్నికల ప్రచారం చేపట్టాలని బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చిర్రా సరస్వతి పిలుపునిచ్చారు. శనివారం మొండికుంటలో నిర్వహించిన బీజేపీ మండలకమిటి సమావేశానికి ఆమె ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ పార్టీ జాతీయ రాష్ట్ర కమిటి పిలుపుతో పార్టీ జిల్లా అధ్యక్షులు రంగాకిరణ్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని పోలింగ్ బూత్‌లలో బూత్ కమిటీలను పటిష్టం చేయాలని,కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ మరోసారి ప్రధాని మోడీ నినాదంతో పార్టీ గెలుపుకోసం కృషి చేయాలని అన్నారు.ఈ నెల12న హైదరాబాద్‌లో కేంద్ర హోంశాఖామంత్రి అమిత్‌షా పాల్గొనే విజయ సంకల్ప మహాసభను జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో పార్టీ మండల ప్రధాన కార్యదిర్శ కల్లూరి రామారావు జిల్లా నాయకులు సురకంటి లింగారెడ్డి మండల ఉపాధ్యక్షులు బండ్ల నాగేశ్వరరావు మండల కార్యదర్శి కోలా భాస్కర్ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు సోమ కృష్ణకుమారి ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు గోసుల రాములు సోషల్ మీడియా కన్వీనర్ ఉమ్మ సుధాకర్‌రెడ్డి కల్లూరి నర్సింహారావు పగడాల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన యువకులకు వాలీబాల్ కిట్ అందజేసిన సీఐ

**అశ్వాపురం,మార్చి09,ప్రభాతవార్త.**
మండలంలోని మారుమూల ప్రాంతమైన మనుబోతులగూడెం పంచాయతీలోని వలస ఆదివాసీ గ్రామం ఐతయ్యగుంపు యువకులకు శుక్రవారం రాత్రి సీఐ జి అశోక్‌రెడ్డి వాలీబాల్ కిట్‌ను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన గిరిజన యువకులతో మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా వుండాలని క్రీడలతో మానసికోల్లాసంతో పాటు స్నేహసంబంధాలు మెరుగు పడతాయని యువత దృష్టిని క్రీడలపై మళ్ళించేందుకే వాలీబాల్ కిటన అందజేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా



యువకులు సీఐకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆలయంలో సత్యనారాయణస్వామి వ్రతం, ప్రత్యేక పూజలు

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ఇల్లెందు పట్టణంలోని ఆమ్ బజార్‌లో గల ఉమాగణపతి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినంను పురస్కరించుకుని కమిటీ సభ్యులు శనివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహాశివుడి కల్యాణం అనంతరం ప్రతి సంవత్సరం ఈ మహా అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు ఎంతో



భక్తి శ్రద్దలతో నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ మహా అన్నదాన కార్యక్రమంలో బాగంగా ముందుగా ఆలయంలో శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతాన్ని నిర్వహించి ఆలయంలో ప్రత్యేక



పూజలను నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారి అన్న ప్రసాద తీర్థాలను భక్తులకు అందించేందుక ప్రతి యేటా కమిటీ సభ్యులు నిర్వహిస్తుండటం సంతోషకరన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూమని అన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి సుమారు 2000 మంది శివ భక్తులు హాజరై స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు యెలుగూరి మధుబాబు, చందా చక్రకధర్, సురేశ్, శంకర్, భాస్కర్, మహేష్; రాజేంద్రప్రసాద్, గణేష్‌బుక్‌స్టాల్ సుబ్బారావు, కండె రమేశ్; ఆనంద్‌రావు, సైఫా రాజశేఖర్, సతీశ్‌కుమర్, ఆర్వపల్లి రాధాకృష్ణ, వ్యామసాని



జనార్ధన్, పొద్దుటూరి నాగేశ్వర్‌రావు, మేడ రాకేశ్ తదితరులు పాపల్గొన్నారు. 13వ వార్డులో సైతం మహాశివరాత్రిని పురస్కరించుకుని భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి వార్డు కౌన్సిలర్ కడకంచి పద్మ హాజరై భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు.

# ఉత్పత్తి,లక్ష్యసాధనలో ఇల్లెందుకు ప్రత్యేక స్థానం

ఇల్లెందు టౌన్,ఇల్లందుఅర్బన్, ప్రభాతవార్త:

సింగరేణిలోనే ఉత్పత్తి, లక్ష్యసానలో ఇల్లెందుకు ప్రత్యేక స్థానం ఉందని ఈ ఆర్థిక సంవత్సరంలోనూ అన్ని ఏరియాల కంటే నిర్దేశించిన లక్ష్యాన్ని ముందుగానే సాధించడం జరిగిందని ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్‌యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె.సారయ్య అన్నారు. ఇల్లెందు ఏరియా సింగరేణిలోనే నిర్దేశించిన లక్ష్యాన్ని 23 రోజుల ముందే సాధించడంలో కీలకభూమిక పోషించిన ఏరియా జీఎం జాన్ ఆనంద్‌ను శనివారం శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఇల్లెందు ఏరియాకు 40లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని 23రోజులు ఉండగానే అధిగమించడం



జరిగిందన్నారు. ఇప్పటికే అన్ని ఏరియాల కంటే కూడా ఇల్లెందు ఏరియా 112శాతంతో ప్రథమ స్థానంలో ముందుకు వెళ్తుందని అన్నారు. ఏరియా ఉద్యోగులు అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ సంస్థ నిర్దేశించిన లక్ష్యాన్ని ముందస్తుగానే సాధిస్తూ వస్తుందని ఈ పరంపర కొనసాసగుతూనే ఉందని అన్నారు. గత ఆర్థిక సంవత్సరంలోనూ 108శాతం ఉత్పత్తిని సాధించి అగ్రగామిగా నిలిచిందని అన్నారు. ఇల్లెందు ఏరియా భవిష్యత్తులోనూ రికార్డుల పరంపరను కొనసాగిస్తూనే ఉంటుందని అన్నారు. కార్మికులు ఇదే స్పూర్తితో రక్షణతో కూడిన ఉత్పత్తే లక్ష్యంగా ముందుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సహాయ కార్యదర్శి కొంగర వెంకటేశ్వర్లు, టిజేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ కృష్ణ, స్టాఫ్ ఇంఛార్జీ షేక్ ముస్తఫా, బ్రాంచ్ ఆర్గనైజింగ్‌కార్యదర్శి కొరిమి సుందర్, ఫిట్ కార్యదర్వులు సంజీవచారి,, లచ్చిరామ్,, బానోత్ బాలాజీ, అజ్మీరా కిషోర్, వీరన్న, నూనెశ్రీనివాస్, బొల్లెద్దుల శ్రీనివాస్, భూషనమ్, యుగందర్, దాట్లవెంకటేశ్వర్లు, శ్రీకాంత్, రరవి, షబ్బీర్, జక్కుల శ్రీనివాసే, రంజిఇత్ , ప్రభుదయాల్, ,సామల శ్రశవీనివాస్, ప్రతాప్‌కుమార్, ప్రసాద్‌రెడ్డి, ఒరెం శ్రీనివాస్, చాంద్‌పాషా, ఖాదర్, బండి సీతారారములు, వెంకటనర్సయ్య, చెరుకు సారయ్య పాల్గొన్నారు.

# పట్టణాలకు ధీటుగా పల్లెల అభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే

ఇల్లెందు(టేకులపల్లి), ప్రభాతవార్త:

పట్టణాలకు ఏమాత్రం తీసిపోకుండా పల్లెలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శనివారం టేకులపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు ఎంతో నమ్మకంతో రెండవసారి ఎమ్మెల్యేగా గెలిపించారని అందుకు శక్తివంచన లేకుండా పల్లెల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ప్రతి పేదవాడికి కాంగ్రెస్ అందిస్తున్న సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 6గ్యారెంటీలలో ఇప్పటికే నాలుగు అమల్లో ఉన్నాయని ఈ నెల 11న గృహలక్ష్మి పథకాన్ని భద్రాద్రి జిల్లాలోనే సీఎం ప్రారంభించనున్నట్లు తెలిపారు. మండలంలోని లచ్చగూడెం, చింతోనిచెలక, గంగారం,



కిష్టారం, కొప్పురాయి, టేకులపల్లి, రాంపురం, బేతంపూడిలో రూ.2.80కోట్లతో సీసీ రోడ్లుకు శంకుస్థాపనతో పాటు అంగన్‌వాడీ భవనాన్ని సైతం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ నవీన్, వర్క్‌ఇన్స్‌పెక్టర్ వంశీఈ, టేకులపల్లి ఎస్సై రాహూఫ్, పూర్ణ, కిసాన్‌కేత్ జిల్లా అధ్యక్షుడు ఏలూరి కోటేశ్వర్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు భూక్యాదేవా, వైస్‌ఎంపీపీ ఉండేటి ప్రసాద్,,



ఎంపీటీసీలు బానోత్ పూర్ణ, సరోజిని, చింతా శాంతకుమారి,, మండల మాజీ సర్పంచులు, ఉపసర్పంచులు, బేతంపూడి సొసైటీ డైరెక్టర్ ఉల్లోజి ఉదయ్, పార్టీ జిల్లా నాయకులు కోరం సురేందర్, మోకాల్ల పోశాలు, ఈది గణేశ్, నర్సింగ్, లక్ష్మయ్య, కాలే ప్రసాద్, అజ్మీరా శివ, జిల్లా మమిళా ఉపాఆధ్యక్షురాలు బండ్ల రజిని తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కామేపల్లి, మార్చి 9 ప్రభాతవార్త: కామేపల్లి మండల పరిధిలోని పొన్నెకల్ 33/11కెవీ ఉపకేంద్రం పరిధిలోని 11కెవీ బండిపడు ఫీడర్‌లోని (బండిపాడు, రాయిగూడెం, రుక్కితండా) గ్రామాలలో ఆదివారం ఉదయం 7గంటల నుండి 11గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని కొత్తలింగాల ట్రాన్స్‌కో ఏఈ ఎన్.శ్రీనివాసులు శనివార ం తెలిపారు. విద్యుత్ వినియోగదారులు,ప్రజలు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు. చెట్ల కొమ్మలు తొలగింపు కార్యక్రమం, లైన్ల మరమ్మత్తులు ఉ న్నందున విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని వెల్లడించారు.






## నారీ శక్తి పేరిట ఆటల పోటీలు





ఇల్లందుఅర్బన్,మార్చి, ప్రబాతవార్త9:

మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకోని ఐకేపీ ఆధ్వర్యం నెహ్రు యువ కేంద్రం,ఖమ్మం యువజన సర్వీసుల మంత్రీత్వ శాఖ,పంచాయతీ రాజ్ అండ్‌గ్రామణ అభివృధి శాఖ డీఆర్‌డీఏ (సెర్ప్)ల అదేశాల మేరకు శనివారం 21 ఫిట్ ఝూన్సీ క్లస్టర్ సీసీ స్వర్ణలత నేతృత్వంలో,ఏపీఎం దుర్గారావు అధ్యక్షతననారీశక్తీ ఫిట్నేస్ ర్యాలీ కార్యాక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హజరైన ఎంపీటీసీలు పూనెం సురేందర్,పాయం కృష్ణ ప్రసాద్,మాజీ సర్పంచ్ ధనసరి స్రవంతిలు జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు.నారీశక్తీలో భాగంగ నిర్వహించిన ర్యాలీ,రన్నింగ్ క్రీడలను మండల సమాఖ్యఉపాధ్యాక్షురాలు కృష్ణవేణి,కార్యదర్శి సౌజన్య,కోశాధికారి సద్గుణలు ప్రారంభించారు.ఈ పోటీలోతిలక్‌నగర్,విజయలక్ష్మినగర్,సీఎస్‌పీ బస్తీ గ్రామ పంచాయతీపరిది లోని ఝూన్సీ క్లస్టరుకు సంబంధించిన గ్రామ సమాఖ్య సభ్యురాళ్ళు ఆటల పోటీల్లో పాల్గొన్నారు.వీరికి రన్నింగ్,మ్యూజీకల్ చైర్స్ వంటి పోటీలునునిర్వహించారు.ఈ పోటీలో గెలుపొందిన బానోత్ విజయ,చొప్పరి ప్రమీల,బోళ్ళ నవ్య,బొడ మంగ,సదా అరుణ,కొంపెల్లి హరితలకు టీషర్టు,క్యాప్,మెమోంటో,సర్టిఫికేట్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో సీసీలు సంపత్,లాలయ్య,వీఓఏలు నవ్య, ప్రమీల,వెంకటలక్ష్మి,సుల్తాన,బేబిరాణీ,ఝూన్సీ గ్రామసంఘం అధ్యక్షురాలురమణ,రథసారథి అధ్యక్షురాలు అరుణ,సాయిబాబా అధ్యక్షురాలు జయ,స్థానిక పెద్దలు రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదభరితంగా ఉన్న విద్యుత్ వైర్లు తొలగింపు

కామేపల్లి, మార్చి 9 ప్రభాతవార్త:

కామేపల్లి పంచాయితీ పరిధిలోని గోపాలపురం ఎస్సీ కాలనీలో 11కెవి విద్యుత్ లైను ఇండ్లపై కిందికి వాలి ఉండటం వలన గతంలో అనేక ప్రమాదాలు చోటు చేసుకున్నాయి.ఈ నేపథ్యంలో భయాందోళనకు గురి అవుతున్న ఆ కాలనీవాసుల ఏకరువు మేరకు ట్రాన్స్‌కో ఖమ్మం టౌన్ డీఈ నంబూరి రామారావు, కొత్తలింగాల ఏడీఈ వైవి ఆనంద్‌కుమార్, ఏఈ ఎన్.శ్రీనివాసులు స్పందించి లైను కిందికి ఉన్న పోల్స్‌ను తొలగించి 11మీటర్ పోల్స్‌ను నూతనంగా వేసి కాలనీ ప్రజల దీర్ఘకాలిక కోరికను శనివారం నెరవేర్చడం జరిగింది.అనేక సందర్భాలలో ఈ విషయమై గతంలో అధికారులకు చెప్పినా స్పందించలేదు.కాలనీ వాసుల విజ్ఞప్తులకు స్పందించిన ఏడిఈ, ఏఈలు వెంటనే ప్రమాద భరితంగా ఉన్న దీర్ఘకాలిక సమస్యను శాశ్వతంగా పరిష్కరించినందుకు కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.డీఈ, ఏడిఈ, ఏఈ, సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్‌పెక్టర్ శంకర్, లైన్ మెన్ ముడిక శ్రీనివాస్, జూనియర్ లైన్‌మెన్ బి.నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు అంతోటి అచ్చయ్య, యన్నమాల శ్యాంసుందర్, రామల్ల రామ్మూర్తి, గండమాల చందర్‌రావు, దోమల బాలశౌరి, మార్కపుడి రాంబాబు, మాగంటి సందీప్, మాగంటి బిక్షం, చిలుముల వీరబాబు, శ్రీకాంత్, చిప్పలపల్లి రఘుపతి, పుల్లయ్య, ట్రాన్స్‌కో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రవన్న స్పూర్తితో ప్రజా ఉద్యమాలను చేస్తాం...

కామేపల్లి, మార్చి 9 ప్రభాతవార్త:

సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి భారత విప్లవోద్యమ నేత రవన్న, ప్రజాపంథా సీనియర్ నాయకులు పిండిప్రోలు సర్పంచ్ రాయల నాగేశ్వరరావుల పోరాట స్పూర్తిని స్పూర్తిగా తీసుకొని మాస్ లైన్ పార్టీతో ప్రజా ఉద్యమాలను ఉధృతం చేస్తామని ‘ మాస్ లైన్ (ప్రజాపంథా) సంయుక్త మండలాల సహాయ కార్యదర్శి ఎస్వీ రాకేష్ అన్నారు.భూమి కోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం సమ సమాజమే లక్ష్యంగా 48సంవత్సరాలుగా అజ్ఞాత జీవితం గడిపిన భారత విప్లవోద్యమ నేత సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసిన రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) 8వ,వర్ధంతి మరొకరు రవన్న తమ్ముడు ప్రజాపంథా సీనియర్ నాయకులు పిండిప్రోలు సర్పంచ్ (5సార్లు) ప్రజాధరణ పొందిన ప్రజానేత రాయల నాగేశ్వరరావు మొదటి వర్ధంతి సందర్భంగా కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో రవన్న, నాగన్నల చిత్రపటాలకు శనివారం పూలమాలవేసి నివాళి అర్పించారు.

# నిరుపయోగంలో గిరిజన ఫిల్లింగ్ స్టేషన్

**తరచుగా నోస్టాక్ బోర్డుల దర్శనం**

**విసుగుచెందుతున్న వినియోగదారులు**

*దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :*

మండల కేంద్రంలో అత్యంత విలువైన భూ సముదాయంలో ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో లక్షల రూపాయలు ఖర్చు పెట్టి భారత్ పెట్రోల్ బంక్‌ను ఏర్పాటు చేస్తే అది నిరుపయోగంగా దర్శనమిస్తుందని విసిగెత్తిపోయిన వాహనదారులు విమర్శిస్తున్నారు. మండల కేంద్రంలో మొత్తం మూడు, మందలపల్లిలో ఒకటి కలుపుకొని మొత్తం నాలుగు ఆయిల్ ఫిల్లింగ్ కేంద్రాలు వినియోగదారుల సౌకర్యార్థం ఆయా కంపెనీల ద్వారా ఏజెన్సీలు తీసుకొని నిర్మించారు. కానీ వీటిలో భారత్ పెట్రోలు బంక్ పట్టణానికి నడిబొడ్డన ఉండటంతో మిగతా బంక్‌లలో అత్యంతగా అమ్మకాల శాతం తగ్గుముఖం పట్టింది. నిత్యం రద్దీగా ఉండే గిరిజన ఫిల్లింగ్ స్టేషన్‌లో గిరిజన యువతీయువకులనే సిబ్బందిగా నియమించి వారికి నెలవారీగా జీతభత్యాలు కూడా గిరిజన సంక్షేమశాఖ ద్వారానే అందజేస్తున్నారు. అంతా బాగానే ఉందను కునే సమయంలో బంక్ నిర్వహణ మాత్రం మందకొడిగా సాగుతోందని వాహనదారులు విమర్శిస్తున్నారు. నెలలో కనీసం 10రోజుల నుండి 15 రోజుల వరకు " నోస్టాక్ ,పెట్రోలు లేదు " అనే బోర్డులు తరచుగా దర్శనం ఇవ్వడం వినియోగదారులకు నిరాశను కలిగిస్తుంది. ఎందుకంటే ద్విచక్రవాహనాలలో పెట్రోలు



పొందడానికి అందుబాటులో పట్టణం మధ్యలో ఉండటం వలన ఎంతో ఆశతో బంక్‌కు వచ్చిన వినియోగదారులకు నోస్టాక్ బోర్డు చూడగానే బిపి లెవల్స్ మీటర్ పగిలేంతగా పెరిగిపోతున్నాయనడంలో అతిశయోక్తి ఏమాత్రం లేదు. క్వాలిటీ, క్వాంటిటీ కి మారుపేరుగా పేరుపొందిన ఈ బంక్‌లో పెట్రోలు నింపుకోవడం అనేది ఎందో అదృష్టంగా భావించాల్సిన పరిస్థితిలా నిర్వాహకుల తీరు గోచరిస్తుందని వినియోగదారులు విలపిస్తున్నారు. అత్యవసరంగా వెళ్లాలని వచ్చిన వాహనదారులకు పెట్రోలు లేదని తెలిసి రెండుకిలోమీటర్ల దూరంలో ఉన్న మందలపల్లి కి వెళ్ళి పెట్రోలు తీసుకోవాలంటే ఎంత ఇబ్బందో అతనికే తెలుస్తుంది. లేదా నెమలిపేట లో ఉన్న బంక్ లోకి వెళ్లాలన్నా నరక ఏతన పడాల్సి వస్తుందని వినియోగదారులు ఆవేదన చెందుతున్నారు. మధ్యలో ఉన్న బంక్‌లో గతంలో అనేక అవకతవకలు జరిగాయనే ఆరోపణలు రావడంతో ఆ బంక్‌లో పెట్రోలు కోసం ఎక్కువగా ఆసక్తి చూపకపోయేసరికి విని యోగ దారులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

***తరచుగా స్టాక్ లేకపోవడానికి కారణం ఏమిటి ...? :...***

పెట్రోలు స్టాక్ అవుతుండగానే ప్రైవేట్ బంక్‌లైతే స్టాకు సిద్ధంగా ఉంచుకోవడం వ్యాపార లక్షణంగా చెప్పవచ్చు. మరి కార్పోరేట్ గిరిజన శాఖ కాబట్టే స్టాకు అయినతర్వాత కూడా మళ్ళీ స్టాకును సిద్ధంగా ఉంచడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని వినియోగదారులు మండిపడుతున్నారు. ఎందరో వాహనదారులు మండు టెండలో సైతం బంక్ వరకు వచ్చి చూసిపోతూ నిరుత్సాహం వ్యక్తం చేస్తున్నారు. అంతేనా లేకపోతే సేల్స్‌లేని బంక్‌లతో ఏదైనా దొడ్డిదారిలో ఒప్పందాలు కుదుర్చుకొని ఈ బంక్‌లో స్టాక్ లేకుండా వ్యవహరిస్తున్నారా...? అనే ప్రశ్నలు కూడా వినియోగదారుల మెదళ్లలో తిరుగుతున్నట్లు సమాచారం. అంతేగాక విక్రయాలకు మించిన సిబ్బంధి ఉండటంతో బంక్‌లో వచ్చిన లాభాలు సంస్థకు ఉపయోగం లేవనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. గతంలో ఇదే తరహాలో భద్రాద్రి జిల్లాలోనే మరో రెండుచోట్ల బంక్‌లు ఏర్పాటు చేస్తే నిర్వాహణపై సక్రమమైన ఆదిపత్యం లేకపోవడం వలన కొంత ఆర్థిక నష్టం కూడా సంస్థకు వాటిల్లినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. ఇదే నిర్లక్ష్యం ఈ బంక్‌లో కూడా కొనసాగితే రాబోయే రోజుల్లో విక్రయాల రేటింగ్ మరింతగా క్షీణదశకు చేరుకోవచ్చునని కొంత మంది వినియోగదారులు బహిరంగంగానే చర్చించు కుంటున్నారు. దీంతో ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ ద్వారా నిర్వహించే బంక్ ఉన్నా ఒకటే లేకున్నా ఒకటే అంటూ వినియోగదారులు పెదవివిరుస్తున్నారు.

# ఘనంగా శాంతికల్యాణ మహోత్సవం

*దమ్మపేట, మార్చి 09 ప్రభాతవార్త*

దమ్మపేటలో గల అన్నపూర్ణా సమేత విశ్వేశ్వర స్వామి వారి దేవాలయంలో మహాశివరాత్రి వేడుకలలో భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం అర్థరాత్రి స్వామివారి శాంతి కల్యాణ మహోత్సవం భక్తజన సందోహం మధ్య వైభవోపేతంగా జరిగింది. అదే విధంగా ఆలయంలో శనివారం భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో అనేక మంది భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారె:





అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ శివాలయంలో జరిగిన పూజా వేడుకల్లో పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకున్న జారె ప్రత్యేక పూజలు చేశారు. ఈక్రమంలో భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఇటీవల వర్షాలకు కోతకు గురైన రోడ్డును జారె పరిశీలించారు. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమాలలో కమిటీ ప్రెసిడెంట్ పానకాల సత్యనారాయణ, పగడాల రాంబాబు, చామర్తి గోపిశాస్త్రి, చిన్నంశెట్టి యుగంధర్, పసుమర్తి చిన్నబాబు, పగడాల కృష్ణారావు, కక్కిరాల రమేష్, అత్తులూరి వెంకట రామారావు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో 5వ విడత చెక్కుల పంపిణీ

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

అశ్వారావుపేట మండలంలో 5వ విడత చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మీ ఎమ్మెల్యే మీ ఇంటికి కార్యక్రమంలో భాగంగా ప్రారంభించారు. ఈ క్రమంలో శనివారం అశ్వారావుపేట పరిసర గ్రామాల్లో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముమ్మరంగా పర్యటించి పలువురు లబ్ధిదారులకు మంజూరి కాబడిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఆయన చేతుల మీదుగా నేరుగా అందజేశారు. గుర్రాలచెరువు, చిన్నంశెట్టిబజార్, వికలాంగుల కాలనీ, మద్దికొండ కాలనీ, భీమునిగూడెం, పాత నారంవారిగూడెం, పేరాయిగూడెం ప్రాంతాల లబ్దిదారులకు నేరుగా మండల రెవెన్యూ మరియు వివిధ శాఖల



అధికారులతో కలిసి చెక్కులను పంపిణీ చేశారు. ఈ క్రమంలో మద్దికొండలో అనారోగ్యంతో బాధపడుతున్న కూరం రామకృష్ణ కుమార్తెను జారె పరామర్శించి అవసరమైన వైద్యాన్ని తన ద్వారా అందిస్తానని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమాలలో తహశీల్దార్ కృష్ణప్రసాద్, కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, మొగళ్లపు చెన్నకేశవరావు, సిపిఐ నాయకులు సయ్యద్ సలీమ్, తుమ్మ రాంబాబు, ఎంపిటిసి వేముల భారతి, సత్యవరపు తిరుమల, కాసాని దుర్గ, సర్పంచ్‌లు, పలు శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## మహిళలకు చీరలు పంపిణీ

*అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త:*

అశ్వారావుపేట మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో మహిళ పారిశుద్ధ్య కార్మికుల సేవలను వక్తలు కొనియాడారు. పంచాయతీలో మహిళా పారిశుద్ధ్య కార్మికుల కష్టాన్ని గుర్తించి వారికి 25 మందికి కాటన్ చీరలు పంపిణీ చేశారు. అదే విధంగా పలువురిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిజెఎల్ఎ సెక్రటరీ ప్రమీలా రాణి, సహచరులు జిడిఆర్ పట్నాయిక్, చిన్నంశెట్టి శ్రీను, గ్రామ పంచాయతీ ఇఒ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట




## గిరిజన గ్రామాలను సందర్శించిన తుమ్మల ప్రయాగ్



*దమ్మపేట,ఏజెన్సీ,మార్చి.9,*

మండలంలోని గిరిజన గ్రామలైన పూసుకుంట,కట్కూరు,ఆర్లపెంట గ్రామలను రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మనువడు తుమ్మల ప్రయాగ్ శనివారం సందర్శించారు.ఈ సందర్బంగా మారుముల ప్రాంతలలో నివసిస్తూన్నా ఆగ్రామప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగితెలుసుకున్నారు.వారి సమస్యలను విన్న ప్రయాగ్ సమస్యను రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరించే విదంగా కృషి చేస్తాని గ్రామస్తూలకు తెలియజెశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కోయ్యల అచ్యుతరావు, బొల్లికోండ నాగేశ్వరరావు,తుమ్మల శేషు,నజీర్ భాషా,సూరిబాబు పాల్గోన్నారు.

## మహిళా సంఘాలకు పరుగు పందెం పోటీలు



*అశ్వారావుపేట అర్బన్, మార్చి 9 ప్రభాతవార్త:*

మండల కేంద్రం అశ్వారావుపేటలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మహిళా సంఘాల సభ్యులకు పరుగు పందెం పోటీలను నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా నారీశక్తి ఫిట్‌నెస్ రోజుగా మార్చి 7ను ప్రకటించిన నేపథ్యంలో మహిళా సంఘాల సభ్యులకు 500ల మీటర్ల పరుగుపందెం పోటీలను నిర్వహించారు. పలువురు మహిళలు ఉత్సాహంగా ఈ నారీశక్తి ఫిట్‌నెస్ రన్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ ఎపిఎం వెంకటేశ్వర్లు, సిసిలు, గ్రామ దీపికలు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు రజక సంఘ సమావేశం



*అశ్వారావుపేట రూరల్, మార్చి 9 ప్రభాతవార్త:*

మండల కేంద్రం అశ్వారావుపేటలో నేడు అనగా ఆదివారం రజక వృత్తి దారుల సమావేశం నిర్వహిస్తున్నట్లు సంఘ సభ్యులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. రజకులు ఆర్థికంగా, సామాజికంగా వృత్తిపరమైన అంశాలను చర్చించుకోవడానికి గాను స్థానిక పాత ఎంపిడిఒ కార్యాలయం వద్ద సమావేశం జరుగుతుందని కావున మండలంలోని రజకులు హాజరు కావాలని సంఘ ప్రెసిడెంట్ బుక్కూరి బుజ్జిబాబు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు ముదిగొండ రాంబాబు, కార్యదర్శి చిటికెన మునలయ్య తదితరులు హాజరతారని ఈ సమావేశంలో మన డిమాండ్లపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో గుమ్మడి ఆదినారాయణ, గాడిచర్ల శ్రీను, పల్లంటి రామ్‌సాయి, తలుపుల నాగేశ్వరరావు, అల్లాడి నారాయణ, గుమ్మడి అప్పన్న, శ్రీను, బండి కృష్ణ, వెంకటేశ్వర్లు, టేకు చిన్న, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు

*తల్లాడ, (వైరా),మార్చి09,ప్రభాతవార్త:*
లయన్స్‌క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేందర్‌రావు ఆధ్వర్యంలో అంర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని వివిధ రంగాల్లో సేవలు చేసిన మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన విడిజి2 నంబూరు మధు మాట్లాడుతూ మహిళలు ప్రతి రంగంలోను రాణిస్తున్నారని, గృహిణిగా ఉంటూనే వారి హక్కల కోసం జరిగే పోరాటాల్లో చురుగానగ పాల్గొంటూ సూచనలు సలహాలు ఇస్తున్నారని వారి పోరాటాల ఫలితమే అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏర్పడిందని, మరిన్ని రంగాల్లో రాణించాలని మహిళా శక్తి ఎంతో గొప్పదని, నేటి మహిళలు మగవారితో సమానంగా అన్ని రంగాల్లో రాజకీయాల్లో రాణిస్తున్నారని శాస్త్ర సాంకేతిక రంగాల్లో సాధిస్తున్న విజయాలే ఇందుకు నిదర్శనం అని అన్నారు. వృత్తి వ్యాపార స్వయం ఉపాధి రాజకీయ రంగాల్లో మహిళలు



స్వశక్తితో ముందుకు దూసుకెళుతున్నారని తెలిపారు. సమాజంలో మహిళలను గౌరవించుకోవడం అందరి బాధ్యత అని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున మహిళలను సన్మానిస్తున్నామని, ఇప్పటికే ప్రభుత్వాలు వివిధ రంగాలు వివిధ రకాలుగా మహిళలను ప్రోత్సహిస్తున్నారని, వారిలో ఉన్న వివిధ రకాల ఆలోచనలను ప్రపంచానికి తెలియజేయడమే లయన్స్‌క్లబ్ యొక్క ఉద్దేశ్యమని ఆయన తెలియజేశారు. అనంతరం మహిళా దినోత్సవం పురస్కరించుకొని పాత బస్టాండ్ రోడ్డు ప్రక్కన సీజనల్ పండ్లు కాయలు అమ్ముకునే మహిళకు రీజియన్ మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత చేతుల మీదుగా డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ హంగర్ రిలీఫ్ కె.వి.ప్రసాద్ సహకారంతో గొడుగు అందించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, రీజన్ మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత, రీజియన్ సెక్రటరీ వై.బుచ్చిరామారావు, గజ్జల కృష్ణమూరినత, కట్ల సురేష్, తాడికొండ రాము, పులి కృష్ణార్జున్‌రావు, నాళ్ళ నాగేశ్వరరావు, నంబూరు విజయరాణి, బండారు సరిత, మిట్టపల్లి అనురాధ, గద్దె నీరజ, పదిమల పుష్పలత, గజ్జల మణి, మిట్టపల్లి వెంకటరమణ, నంబూరు శ్రీనివాసరావు, పెనుగొండ రిషివర్ష, కన్యదారి హనుమాయమ్మ, చెరుకూరి వాసవి తదితరులు పాల్గొన్నారు.

# మూడు గ్రామాల్లో మినరల్ వాటర్ ప్లాంట్

## తోటకూరి ఫౌండేషన్‌చే రూ. 20లక్షల వ్యయంతో ఏర్పాటు

*కారేపల్లి,మార్చి 9, ప్రభాతవార్త :*
గ్రామీణ ప్రాంతంలో మినరల్ వాటర్ పేరుతో వాహనాల ద్వారా త్రాగునీరును అందజేస్తున్నామని తెలుపుతూ.. మామూలు మంచి నీరు సరఫరా జరుగుతుంది. దీంతో గ్రామీణ ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం కనబడుతుంది. ఈ క్రమంలో స్వచ్ఛమైన మినరల్ వాటర్ ప్రజలకు సరఫరా చేయాలనే సంకల్పంతో తోటకూరి ఫౌండేషన్ ముందుకు వచ్చి తమ వంతు సహాయంగా రూ. 20లక్షల వ్యయంతో3గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుతో ఆయా గ్రామాలకు ఎంతో ఉపయోగకరంగా మారనున్నది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.... సింగరేణి మండలం గేటు కారేపల్లి రేకలగూడెం



సత్యసాయి పెట్రోల్ బంక్ సమీపంలో ప్రజలకు మంచినీరు అందించే క్రమంలో రూ. 20లక్షల వ్యయంతో 3 మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు తోటకూరి ఫౌండేషన్ శ్రీకారం చుట్టారు. మండల పరిధిలోని గేటు కారేపల్లి గ్రామానికి చెందిన తోటకూరి పిచ్చయ్య, సత్యకుమారి దంపతులు కుటుంబ సంస్థ ద్వారా 3గ్రామాలలో ఉచిత మినరల్ ప్లాంట్లను తోటకూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 20లక్షల వ్యయంతో మండల పరిధిలోని గేటు కారేపల్లి, రేగులగూడెం, కారేపల్లి వెంకటసాయి పెట్రోల్ బంకు సమీపంలో సురక్షిత త్రాగునీరు ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నారు. ఈసందర్భంగా శనివారం ఫౌండేషన్ నిర్వాహకులు తోటకూరి పిచ్చయ్య మాట్లాడుతూ..... తోటకూరి ఫౌండేషన్ ద్వారా సమాజంలో వివిద వర్గాల ప్రజలకు చేయూతను అందించే క్రమంలో ఫౌండేషన్ సహకరిస్తున్నారు. దీనిలో బాగంగానే తొలుత 3గ్రామ పంచాయితీలలో రూ. 20లక్షల వ్యయంతో ప్రారంభించనున్న వాటర్ ప్లాంట్ ద్వారా మినరల్ వాటర్‌ను ఉచితంగా అందజేస్తామని, రానున్న రోజులలో మరిన్నీ గ్రామ పంచాయితీలలో ఈ ఉచిత మంచినీటి సౌకర్యాన్ని తోటకూరి ఫౌండేషన్ సహకారంతో అందజేస్తున్నట్లు పిచ్చయ్య, సత్యాకుమారి దంపతులు తెలిపారు. గ్రామాల్లో త్రాగునీటి సమస్య లేకుండా తోటకూరి ఫౌండేషన్ ముందుకు వచ్చి శ/ద్ధ జల కేంద్రాలను ఏర్పాటుకు ముందుకు రావడం పట్ల స్ధానికులు అభినందనలు తెలుపుతున్నారు.

## కొనసాగిన కోటిటింగాల జాతర

కారేపల్లి,మార్చి 9, ప్రభాతవార్త ః
మహాశివరాత్రి సందర్భంగా జరిగే కోటిలింగాల జాతర శనివారం సైతం కొనసాగింది. మండల పరిధిలోని పోలంపల్లి పంచాఇయతీలోని కోటిలింగాల గ్రామంలో కాకతీయ ఏళ్ళ నాటి స్వయంభుగా వెలసిన శివలింగాన్ని దర్శించుకునేందుకు మహాశివరాత్రి పర్వదినం రోజు భారీగా భక్తులు తరలివస్తారు. 3రోజుల పాటు జరిగే ఈ జాతర 2రోజు సైతం కొనసాగింది. భక్తులు ప్రశాంతంగా తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ



చైర్మన్ చీమల కృష్ణయ్య ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాటు చేశారు. కారేపల్లి సీఐ బి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ముందస్తుగానే పార్కింగ్, వాహన రకాపోకలకు ప్రణాళికలు చేపట్టడంతో శివరాత్రి రోజున జాతరకు వచ్చే భక్తులు ఎటువంటి అసౌకర్యం లేకుండా ప్రయాణాలు సాగించి మొక్కులు చెల్లించుకున్నారు. బక్తుల సౌకర్యం కారేపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పోలంపల్లికి చెందిన ఆదివాసీ నాయకుడు పూనేం శివరాం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మంచినీటి శిబిరం ద్వారా జాతరకు వచ్చే భక్తులకు త్రాగునీరు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సూరపాక కృష్ణ, ఎట్టి సత్యనారాయణ, ఈసాల రాంబాబు, బొర్రా వెంకటేశ్వర్లు, ఈసాల నర్సింహారావు, చింతా రామకృష్ణ, ఈసం దశరథ్, చీమల అజయ్, మొలకమ్ అభిరాం, ఈసాల సురేష్, ఈసాల కృష్ణ, కొరసా నగేష్, కల్తీ బాబు, కొరసా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 9 కిరణ్‌శౌరికి ఉస్మానియా యూనివర్శిటీ డాక్టరేట్



*తల్లాడ, (వైరా)మార్చి09,ప్రభాతవార్త:*
ఖమ్మం నగరానికి చెందిన చింతల కిరణ్‌శౌరి వైరా శ్రీచైతన్య డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ తత్వశాస్త్ర విభాగంలో ఉస్మానియా యూనివర్శిటీ నుండి ప్రొఫెసర్ జి.లక్ష్మణ్ పర్యవేక్షణలో పిహెచ్‌డి పూర్తి చేసి డాక్టరేట్ పట్టా పొందారరు. రవీంద్రనాథ్ ఠాగూర్స్ విజన్ ఆఫ్ రెలీజియన్ అండ్ ఎద్యుకేన్ ఎ ఫలాసఫికల్ అనాలసిస్ అంశంపై కిరణ్‌శౌరి పరిశోధన పూర్తి చేసి డాక్టరేట్

## మహిళా సాధికారతే లక్ష్యం

*తల్లాడ, (వైరా)మార్చి09,ప్రభాతవార్త:*
వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వరనయంలో వివిధ రకాలైన వారికి ఆర్థిక చేయూతనిస్తున్నామని లయన్స్‌క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అఆన్నరు. అమ్మ వాటర్ ప్లాంట్ నందు కొణతాలపల్లి నాగేశ్వరరావు, మనోహరి పెల్లిరోజున పురస్కరించుకొని మనోహరి జ్ఞాపకార్థం వారి కుమారుడు నగేష్, తాటిపూడికి చెందిననిరుపేద మహిళలకు కుట్టుమిషన్ అందించారు. ఈ కార్యక్రమంలో కొణతాలపల్లి నాగేశ్వరరావు, నగేష్, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, చెరుకూరి శ్రీనివాసరావు, తాడికొండ రాము, శారద, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## వ్యాట్‌టాక్స్‌లు నిలుపుదల చేయాలి



*తల్లాడ, (వైరా),మార్చి09,ప్రభాతవార్త:*
వైరా ఐఎంఎల్ డిపోలో మదనయం అమ్మకాలపై అదనంగా వసూలు చేస్తున్న వ్యాట్‌టాక్స్ నిలుపుదల చేయాలని మద్యం షాపుల నిర్వాహకులు మద్యం డిపో ఎదురుగా నిరసన చేపట్టారు. వ్యాట్‌టాక్స్ నిరసిస్తూ బార్ షాపుల నిర్వాహకులు మద్యం కొనుగోలును నిలిపివేశారు. డిపోలో మద్యం అమ్మకాలు లేకపోవడంతో డిపో వెలవెలబోయింది. ఈ సంద్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా వైన్స్ అండ్ బార్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ గుర్రాల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే మద్యం వ్యాపారులు మద్యం అమ్మకాలపై జీఎస్టీ ఇతర టాక్స్‌లు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని, దీనిని అదనంగా వాట్‌టాక్స్ పేరుతో మరో ఏడు శాతం పెంచడం వలన మద్యం వ్యాపారులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పాత విధానాన్ని అమలు చేయాలని, వ్యాట్‌టాక్స్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తమ సమస్య పరిష్కరించేంత వరకు కొనుగోలును నిలిపివేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఐంఎల్ డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో వైన్స్ అండ్ బార్ అసోసియేషన్ జిల్లా నాయకులు గుర్రాల శ్రీనివాసరెడ్డి గొర్రెపాటి నరేష్, సుబ్బారావు, వైన్ షాపు నిర్వాహకులు పాల్గొన్నారు.

## నామా ఫ్లెక్సీలు చించివేత పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు





*తల్లాడ, (వైరా),మార్చి09,ప్రభాతవార్త:*
వైరా మండలం గండగలపాడు గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ ఎంపి నామా ఫ్లెక్సీలను గుర్తుతెలియని వ్యక్తులు చించివేశారు. వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా జరిగే జాతర మహోత్సవానికి టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వైరా నుండి స్నానాల లక్ష్మీపురం గ్రామం వరకు ఎంపి నామ పేరుతో స్వాగత ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. పార్టీ ఫ్లెక్సీలను గత రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఎంపి నామాకు చెందిన ఫ్లెక్సీలన్ని చించివేశారు. ఈ సందర్భంగా స్థానిక పార్టీ నాయకులు మాట్లాడుతూ వచ్చే పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రాజకీయ కక్ష పేరుతో ఓర్వలేని కొంతమంది వ్యక్తులు టిఆర్ఎస్ పార్టీ ఫ్లెక్సీలు చించివేశారని అన్నారు. దీంతో స్థానిక పార్టీ నాయకులు ఫ్లెక్సీలు చించివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వైరా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## రామలింగేశ్వర ఆలయంలో శివపార్వతుల కళ్యాణం

*కారేపల్లి, మార్చి 9, ప్రభాతవార్త :*
మహాశివరాత్రి పర్వదినాన శ్రీ ఉమా సమేత రామలింగేశ్వర ఆలయంలో శుక్రవారం రాత్రి శివపార్వతుల కళ్యాణ మహేత్సవం ఆలయ ఈవో కె వేణుగోపాలచార్యులు, ట్రస్టీ ఫౌండర్ పర్సా పట్టాబి రామారావు, ఆలయ ధమ్మకర్తపరస శరత్‌కుమార్‌ల పర్యవేక్షణలో కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని ఆంజనేయస్వామి ాగుడి వద్ద కళ్యాణపు దేవతా మూర్తుల విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మేళ తాళాలతో మహిళా కోలాట బృందం సందడితో దేవతామూర్తులను ఊరేగింపుగా మోసుకొని శివాలయంకు చేరుకున్నారు. గేటు కారేపల్లి కి చెందిన హైకోర్టు లాయర్ పరసా సనత్‌కుమార్, శ్రీదేవి దంపతులతో ఆలయ పూజారి సురేష్‌శర్మ కళ్యాణపు కతువును నిర్వహించారు. స్వామి వారి కళ్యాణాన్ని తిలకించుటకు గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, యువత, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరైనారు.

# అధికారి ఆంక్షలు .... ముందుకు సాగని రిజిస్ట్రేషన్లు

**వాహనదారులు, డీలర్లు, ఏజెంట్లలో ఆందోళన**

**మంత్రి, ఎమ్మెల్యేల దృష్టికి వెళ్లిన సమస్య**

సత్తుపల్లి, మార్చి 8, ప్రభాతవార్త:

సత్తుపల్లి రవాణాశాఖ ప్రాంతీయ ఆధికారిగా నూతనంగా విధుల్లో చేరిన యోగీశ్వర సింగ్ వాహనాల రిజిస్ట్రేషన్ల విషయంలో విధించిన ఆంక్షలకు వాహన యజమానులు, డీలర్లు, ఏజెంట్లు సైతం తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. రవాణాశాఖ అధికారిగా విధుల్లో చేరి 15 రోజులు గడుస్తున్నప్పటికీ ఈయన వాహనాల విషయంలో విధిస్తున్న నిబంధనలకు ఏజెంట్లు, వాహనదారులు, డీలర్లు సైతం బెంబేలెత్తుతున్నారు. అధికారి సూచనలు ప్రతి వాహన దారుడు రిజిస్ట్రేషన్లు చేయించుకోవాలంటే ఇంజన్ నెంబర్ చూయించాలని, అలాగే చాయిస్ నంబర్ కూడా చూయిస్తేనే అట్టి వాహనాలు కొత్తవైనా, పాతవైనా రిజిస్ట్రేషన్లు చేయడం జరుగుతుందని అధికారి కరాకండిగా చెబుతున్నారు. ద్విచక్రవాహనాలు, ఫోర్ వీలర్లు, పాత, కొత్తవి గానీ ఏ వాహనం అయినా పైన తెలిపిన రెండు నెంబర్లు వాహనం మీద చూసిన తరువాతే



వాహన రిజిస్ట్రేషన్లు చేయడం జరుగుతుందని రవాణాశాఖ అధికారి నిబంధనలు పెట్టారు. ఈ నిబంధనలు వాహనదారులకు, ఏజెంట్లకు, డీలర్లకు మింగుడు పడటం లేదు. గతంలో ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన ప్రాంతీయ రవాణాశాఖ అధికారులు సంగం వెంకటపుల్లయ్య, మనోహర్‌లు ఇలాంటి నిబంధనలు విధించలేదని, వాహన నెంబర్‌లు ఒక బిళ్ల మీద రాసి చూపిస్తే రిజిస్ట్రేషన్లు చేసేవారని, ఇప్పుడు ఇలాంటి నిబంధనల వల్ల కార్యాలయంలో గత కొన్ని రోజులుగా వాహన రిజిస్ట్రేషన్లు ముందుకు వెళ్లడం లేదని తెలిసింది. నూతనంగా విధుల్లో చేరిన అధికారి రిజిస్ట్రేషన్‌లో పెట్టిన నిబంధనల వల్ల పడుతున్న ఇబ్బందులను రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరియు స్థానిక ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ దృష్టికి వాహనదారులు, డీలర్లు, ఏజెంట్లు తీసుకెళ్లడం జరిగిందంటే ఈ విషయం ఎంత తీవ్రంగా పరిగణించారో ఇట్టే అర్ధమవుతుంది. ఈ సమస్యను తీవ్రంగా తీసుకెళ్లడంలో కొత్తగా వచ్చిన అధికారి మునుముందు

ఏఏ నిర్ణయం తీసుకుంటారో వేచి చూద్దాం.

అధికారి వివరణ :

వాహనదారులు, డీలర్లు, ఏజెంట్లు వాహన రిజిస్ట్రేషన్ల విషయంలో నిబంధనలు విధించడాన్ని సత్తుపల్లి ప్రాంతీయ రవాణాశాఖ అధికారి యోగీశ్వర సింగ్ దృష్టికి తీసుకెళ్లగా ప్రతి వాహనాన్ని రిజిస్ట్రేషన్ చేయడానికి ఇంజన్ నెంబర్, ఛాయిస్ నెబర్ చూసిన తరువాతే రిజిస్ట్రేషన్ చేయడం జరగుతుందని అన్నారు. ఈ విధానం వల్ల ఎవరికి ఇబ్బంది లేదని, వాహనదారులకు ఈ విధానం చాలా మంచిందని, వాహనాలు ప్రత్యేకంగా చూడటం వల్ల నెంబర్లు తేడా లేకుండా ఖచ్చితంగా రిజిస్ట్రేషన్లు జరుగుతాయని యోగీశ్వర్ సింగ్ అన్నారు.




## ఉద్యోగం సంపాదించుకున్న మహిళలకు సన్మానం

కల్లూరు, మార్చి 09, ప్రభాతవార్త



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు కల్లూరు పంచాయతీ పరిధిలోని అంబేద్కర్ నగర్, శాంతి నగర్ మహిళా ఉద్యోగులను జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్‌రావు ఆధ్వర్యంలో ఒక పక్క కుటుంబాన్ని పోషించుకుంటూ కష్టపడి చదివి ఉద్యోగం సంపాదించుకున్న మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పసుమర్తి చందర్‌రావు, యాకుబ్ అలి, కాశిమళ్ళ పురుషోత్తం, బైర్ల కాంతారావు, ఉబ్బన బాబురావు, ఉబ్బన రాంబాబు, దామాల రాజు, ఉబ్బన శ్రీనివాసరావు, దామాల సురేష్, ఉబ్బన దేవదాసు, కోట వెంకటేశ్వరరావు, ఉబ్బన కరుణాకర్, మేకల ప్రసాద్, కొత్తపల్లి వెన్నెల, బైర్ల శ్రీరాములు, మేకల సాంబశివరావు, శాంతి నగర్ వాసులు కనకపూడి జయరాజు, కాకాటి గోపాల్, మాతిపోగు ముఖేష్, కొత్తపల్లి వీరేంద్ర, కిన్నెర రాజు, కెవి. గుర్రాల సుధీర్, కొత్తపల్లి వంశీ తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి కోసం ఖాళీ బిందెలతో రోడ్డెక్కిన గిరిజనులు

సత్తుపల్లి( పెనుబల్లి,) ప్రభాతవార్త

మండల పరిధిలోని లింగగూడెం గ్రామానికి చెందిన గిరిజనులు నీళ్ళ కోసం శనివారం ఖాళీ బిందెలతో రోడ్డెక్కారు. గ్రామానికి చెందిన గిరిజనులకు గత మూడు రోజులుగా మిషన్ భగీరథ నీరు రావడం లేదని గ్రామానికి చెందిన గిరిజనులు ఖాళీ బిందెలతో గ్రామంలోని ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అధికారులెవరూ తమ బాధను ఆలకించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వేసవి కాలం ప్రారంభం కావడంతో మండల పరిధిలోని పలు గ్రామాల్లో సైతం ఇదే రకమైన పరిస్థితి కనిపిస్తుంది. గ్రామపంచాయితీ పాలకవర్గాల సమయం ముగిసిపోవడం, ప్రత్యేక అధికారుల పాలన రావడంతో అధికారులు కూడా



గ్రామాల్లోని సమస్యలను తీర్చలేకపోతున్నారు. గ్రామపంచాయితీ ఖాతాల్లో సైతం డబ్బులు లేకపోవడం, ఉన్నా కాని వాటిని తీసి గ్రామాల్లో సమస్యలు తీర్చేందుకు ఎవరికీ అధికారం లేకపోవడంతో గ్రామపంచాయితీలో సమస్యలు పెరిగిపోతున్నాయి. ప్రత్యేక అధికారులు తాము చేసేదేమీలేదంటూ చేతులేత్తుస్తున్నారు. మా జేబుల్లో నుంచి మేము పెట్టుబడి పెట్టలేమని వారు తెలుపుతున్నారు. గ్రామంలో ఉన్న మోటార్లు పనిచేయకపోవడం వలన సమస్య తలెత్తినట్లు గ్రామ ప్రజలు తెలిపారు. ఇకనైనా అధికారులు స్పందించి మా నీళ్ళ సమస్యలు తీర్చాలని గిరిజనులు వేడుకుంటున్నారు.

## ఆర్టిసి లాజిస్టిక్స్ ద్వారా మేడారం ప్రసాదం పంపిణీ

కల్లూరు, మార్చి 09, ప్రభాతవార్త



ఆర్టిసి లాజిస్టిక్స్ ద్వారా మేడారం ప్రసాదం పంపిణీ కార్యక్రమం సత్తుపల్లి డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎస్‌కె. మునీర్ పాషాతో కలిసి ప్రారంభించారు. ఆర్టిసి ఎండి. విసి. సజ్జనార్ ఆదేశానుసారం మేడారం జాతరకు వెళ్ళలేఇన వారి సౌకర్యార్థం వారి ఇంటి వద్దకే మేడారం ప్రసాదాన్ని పంపిణీ చేయాలనే సంకల్పంతో ఆర్టిసి లాజిస్టిక్స్ ద్వారా కేవలం రూ. 299/-లకే బుకింగ్‌లు ప్రారంభించగా విశేష స్పందన లభించింది. సత్తుపల్లి డిపో పరిధిలో బుకింగ్ చేసుకున్న భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ ప్రారంభించారు. శనివారం కల్లూరులో ప్రసాద పంపిణీ కార్యక్రమంలో సత్తుపల్లి డిపో విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు పాల్గొన్నారు.

## గొప్ప విప్లవ యోధుడు కామ్రేడ్ రవన్న



తల్లాడ, మార్చి 09, ప్రభాతవార్త

ఆదివాసీల విముక్తి కోసం ఆదివాసులకు భూమిపై హక్కు కల్పించడం కోసం 40 సంవత్సరాలు అజ్ఞాత జీవితంలో అనేక పోరాటాలు నిర్వహించిన గొప్ప విప్లవ యోధుడు కామ్రేడ్ రవన్న అని ఐఎఫ్టీయూ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్‌కె.లాల్‌మియా పేర్కొన్నారు. కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న 8వ వర్ధంతి సందర్భంగా శనివారం మండల పరిధిలోని అంజనాపురం గ్రామంలో ఐఎఫ్‌టియూ ఆధ్వర్యంలో రవన్న చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా లాల్‌మియా మాట్లాడుతూ అడవి ఉద్యమాన్ని మైదాన ప్రాంత ఉద్యమాన్ని సమన్వయపరుస్తూ పేద ప్రజల విముక్తి కోసం తమ రక్తాన్ని ధారబోసినటువంటి గొప్ప వ్యక్తి రవన్న అని కొనియాడారు. కామ్రేడ్ రవన్న ఆశయాలు ముందుకు తీసుకెళ్ళాలంటే ఐఎఫ్‌టియూ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాల ద్వారానే కార్మిక వర్గ పోరాటాల ద్వారానే ఈ వ్యవస్థ మార్పుచెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు తల్లాడ బ్రాంచి కమిటి నాయకులు ఏసు కాజామియా, గోపాలకృష్ణ, శ్రీనివాసరావు, నారాయణ, రాంబాబు, చాంద్‌మియా, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించండి

## ఎమ్మెల్యేని కలిసిన సిపిఐ నేత దండు


సత్తుపల్లి, మార్చి 8, ప్రభాతవార్త:

పట్టణంలోని ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వం ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని సిపిఐ ఆధ్వర్యంలో శాసన సభ్యురాలు డా. మట్టా రాఘమయి దయానంద్‌ను కలిసి ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ వినతిపత్రం అందజేశారు. అనంతరం దండు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మహాలక్ష్మీ పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హర్షించదగిందేనని, అయినా దీని వల్ల ఆటోడ్రైవర్లు, ఆటోల యజమానులు తీవ్రంగా నష్ట పోతున్నారని ఆరోపించారు.

వీరిని ప్రభుత్వం ఆదుకోని ఒకొక్కరికీ సంవత్సరానికి రూ.50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొన్ని ఆటోలకు ఈఎంఐలు కూడా కట్టుకోలేని స్థితిలతో కొందరి ఆటోలు ఫైనాన్సర్లు తీసుకెళుతున్నారని, ఇదిలా ఉండగా ఆటోలో మూడు సీట్లు, నాలుగు సీట్లు కంటే ఎక్కువ ఉండరాదని బ్రేక్ ఇన్స్పెక్టర్లు ఆంక్షలు పెడుతున్నారని అన్నారు. ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు రూ. 15000వేలు ఇస్తామని ప్రకటించడం జరిగిందని, అలాగే బ్రేక్ ఇన్స్పెక్టర్‌తో మాట్లాడి సమస్యలు లేకుండా పరిష్కరిస్తాని ఆమె అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం ఆటో డ్రైవర్లకు ఇందిరమ్మ ఇల్లు వర్తించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు ఎస్‌కె. యాకుబ్, ఆటో యూనియన్ నాయకులు, అధ్యక్షులు షేక్. షౌకత్, శ్రీనివాసరావు, సిపిఐ పట్టణ నాయకులు పాలకుర్తి వీరయ్య, వి. విజయ్, వెంకట్రావు, బొంతు రమేష్, పసుమర్తి శ్రీనివాసరావు, ఎస్‌కె. ఖాజా, నాగరాజు, గద్దల రాంబాబు, ప్రసాద్ తదితరులున్నారు.

## మాజీ సర్పంచ్ మృతి

కల్లూరు, మార్చి 09, ప్రభాతవార్త



కల్లూరు మండల పరిధిలోని ఎర్ర బంజర గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గుగులోత్ పెద్ద లచ్చిరాం (85) శుక్రవారం సాయంత్రం అనారోగ్యంతో మృతిచెందినట్లు కుటుంబీకులు తెలిపారు. ఈయనకు భార్యా, పిల్లలు ఉన్నారు. లచ్చీరాం మృతిపట్ల కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, గ్రామ ప్రముఖులు సత్యనారాయణరెడ్డిలతో పాటు కార్యదర్శి కృష్ణయ్య, పలువురు సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు.



# మతోన్మాద శక్తులను ఓడించాలి

**ఎంఎల్‌మాస్‌లైన్ కేంద్ర సహాయ కార్యదర్శి పోటు రంగారావు**

ఖమ్మం రూరల్, వ , ప్రభాతవార్త

దేశంలోని విప్లవ పార్టీలు అనైక్యతకు గురయ్యాయని, నేడు మతోన్మాద పాసిస్ట్ దోపిడీ వర్గాలను ఓడించడానికి ఐక్యం కావాలని సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ కేంద్ర కమిటీ సహాయ కార్యదర్శి పోటు రంగారావు పిలుపునిచ్చారు. శనివారం ఖమ్మం రూరల్ మండలంలోని ఎం.వెంకటాయపాలెంలోని మాస్ లైన్ కార్యాలయంలో రవన్న ట్రస్ట్ అధ్యక్షులు గుర్రం అచ్చయ్య అధ్యక్షతన జరిగిన సుభాష్ చంద్రబోస్ 8వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు రాయల్ సుభాష్ చంద్రబోస్ దోపిడీ సమాజం రద్దయి పోయి కష్టాలు లేని సమస్యలు లేని సమ సమాజం సిద్ధించాలని, 50 ఏండ్ల పాటు రహస్యంగా జీవించారని అన్నారు. తాను నమ్మిన సిద్ధాంత నిర్మాణం కోసం అంతర్గత పోరాటాలు చేశారని, ఆయన త్యాగం గొప్పదని అన్నారు.







నేడు దేశంలో బిజెపి, ఆర్ఎస్ఎస్, పాసిస్ట్ మతోన్మాదం ప్రమాదకరంగా తయారైందని, దళితుల మీద, మైనార్టీల మీద, మతోన్మాద దాడులు చేసే హత్యాకాండం కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్య లౌకిక విధానాలకు, రాజ్యాంగానికి వ్యతిరేకమైందని అన్నారు. నరేంద్ర మోడి అధికారంలోకి వచ్చిన ఈ పది సంవత్సరాల కాలంలో కార్పొరేట్ వర్గాలైన ఆదానీ, అంబానీలకు దేశంలోని అన్ని వనరులను కట్టబెడుతూ పేదరికం, నిరుద్యోగం, అప్పులు మిగిల్చారని అన్నారు. దేశంలో సమ సమాజం సిద్ధించాలంటే రాయల సుభాష్ చంద్రబోస్ నమ్మిన సోషలిజం స్థాపన జరిగేందుకు ప్రజలు పోరాటాల్లో ఐక్యంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. అనేక విప్లవ సంస్థలు తమ పార్టీతో కలిసి రావడానికి ముందుకు వస్తున్నాయని అన్నారు. అంతకు ముందు పార్టీ పతాకాన్ని రంగారావు ఎగుర వేసి రవన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళర్పించారు. ఈ కార్యక్రమంలో మాస్‌లైన్ పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య, ట్రస్టు బాధ్యులు వడ్డెల్లి కృష్ణమూర్తి, పుసులూరి నరేందర్, పార్టీ మండల కార్యదర్శి మారుతి మల్లయ్య, డివిజన్ నాయకులు మలీదు నాగేశ్వరరావు, కుర్రా వెంకన్న, గ్రామ కార్యదర్శి బాల్నే యాదగిరి, నాయకులు ఉపేందర్, వెంకన్న పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో అగ్రభాగాన నిలవాలి

నేలకొండపల్లి, మార్చి 9 ప్రభాతవార్త:

మహిళలు అన్ని రంగాలలో అగ్రభాగాన నిలవాలని నేలకొండపల్లి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, కొర్లగూడెం ఎంపిటిసి మెంబర్, వాసవి క్లబ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆఫీసర్ రేగూరి వాసవి వెల్లడించారు. ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకుని శనివారం నేలకొండపల్లి నందు వాసవి వనిత భక్తరామదాసు క్లబ్, గ్రేటర్ నేలకొండపల్లి క్లబ్, కన్యకాపరమేశ్వరీ రాజేశ్వరపురం క్లబ్, నేలకొండపల్లి కపుల్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో మహిళలకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలతో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులను ముఖ్యఅతిథి రేగూరి వాసవి అందచేసారు. ఈ సందర్భంగా పలువురికి ఘనంగా సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి



ఎంపిటిసి మెంబర్ దోసపాటి కల్పన, వివిధ వాసవి క్లబ్‌ల అధ్యక్షులు వల్లభు పరిమళ, కనమర్లపూడి నాగలక్ష్మి, మాటూరి శేషగిరిరావు, రీజియన్ సెక్రటరీ కొత్త కరుణ, జోన్ చైర్మన్ కొత్త రాణి, రీజియన్ చైర్మన్ గెల్లా కృష్ణారావు పాల్గొన్నారు. క్రీడాపోటీలను విజయవంతంగా నిర్వహించిన వివిధ వాసవి క్లబ్‌ల కమిటీల ప్రతినిధులను నేలకొండపల్లి వర్తక సంఘం అధ్యక్షుడు, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రసిడెంట్ రేగూరి హనుమంతరావు ప్రత్యేకంగా



అభినందించారు. అలాగే, ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్ర డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క సతీమణి మల్లు నందినీ నేలకొండపల్లి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, కొర్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి ఆధ్వర్యంలో వాసవి మహిళాప్రతినిధులు ఖమ్మం వెళ్ళి కల్సి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వాసవి క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# భట్టి సార్ ముదిగొండ గోస కొంచెం వినండి సార్

**దుమ్ము,ధూళితో కొట్టుమిట్టులాడుతున్న ముదిగొండ ప్రజలు**
**ముదిగొండ రావాలంటేనే భయపడుతున్న మండల ప్రజలు**
**బస్సు ప్రయాణీకులకు కనీసం నిలువ నీడ కరువు...!**

ముదిగొండ,మార్చి 9, ప్రభాతవార్త :

ముదిగొండ మండల ప్రజలకు ఏదో ఒక అవసరం ఉండటంతో ముదిగొండకు నిత్యం వస్తూ ఉంటారు. కానీ ముదిగొండలో అడుగు పెట్టాలంటే మండల ప్రజలు మనస్సును చంపుకొని రావాల్సిందే. ఎందుకంటే ముదిగొండలో ఎక్కువ శాతం పరిశ్రమలు ఉండడంతో ఎక్కువ దుమ్ము, దూళీ రోడ్లపై ఉంటుంది. ఖమ్మం, కోదాడ రహదారులపై నిత్యం వాహనాలు రద్దీ ఉండడంతో అటువైపు వెలుతున్న బాటసారులకు ద్విచక్ర వాహనదారులకు దారి కనిపించని విధంగా దుమ్ము లేవడం వలన మండల ప్రజలు మండలంలో అడుగు పెట్టాలంటే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. అంతే కాకుండా కొంచెం సేపు బస్ కోసం వేచి ఉండాలన్న ప్రయాణికులు వేచి ఉండే స్థలం లేకపోవడంతో ప్రయాణీకులు, మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. ఈ విషయంపై చాలాసార్లు ప్రజాప్రతినిధులకు గత ప్రభుత్వ పాలకులకు అధికారులకు మండల ప్రజలు ఎన్నోసార్లు వినతిపత్రం అందజేసినా ప్రయోజనం మాత్రం శూన్యం. కానీ ఇప్పుడు మధిర నియోజకవర్గం నుండి భారీ మెజార్టీతో గెలిపించుకున్న ప్రజా నాయకుడు భట్టి విక్రమార్క మల్లు రాష్ట్రంలోని అత్యుత్తమమైన పదవులు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రులుగా ఉండడం మధిర నియోజకవర్గ ప్రజల అదృష్టంగా భావిస్తున్నారు. ఎందుకంటే గత పాలకులు చేయలేని అభివృద్ధి పనులు మన అభివృద్ధి ప్రధాత భట్టి విక్రమార్క, ప్రజా ప్రభుత్వంలో చేస్తారని కోటి ఆశలతో మండల ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఇప్పుడైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు సంబంధించి ముదిగొండలో ఉన్నటువంటి కాలుష్యాన్ని తగ్గించేటువంటి చర్యలు చేపట్టి, ప్రయాణీకులకు ఇబ్బంది లేకుండా సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## మంచి నీటి కోసం రోడ్డెక్కిన లింగాలగూడెం గ్రామస్తులు

సత్తుపల్లి, మార్చి 09, ప్రభాతవార్త:

రానున్న వేసవి కాలం దృష్ట్యా త్రాగునీటి కోసం ప్రజలు ఇబ్బంది పడకూడదని ఒక పక్క ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇస్తున్నప్పటికీ మరో పక్క త్రాగునీటి కోసం గత ఐదు రోజులుగా త్రాగునీరు లేక అల్లాడుతున్నామని పెనుబల్లి మండలం, లింగగూడెం గ్రామానికి చెందిన గ్రామస్తులు శనివారం రోడ్డెక్కారు. గత ఐదు రోజులుగా మా గ్రామానికి త్రాగునీరు లేదని చెప్పినప్పటికీ ఏ అధికారి పట్టించుకోవడం లేదని, చేసేదేమీ లేక శనివారం గ్రామానికి చెందిన మహిళలు ఖాళీ బిందెలతో రోడ్డెక్కి సమస్యను పరిష్కరించాలని ధర్నాకు దిగారు. పెనుబల్లి ఎంపిడివో అన్నపూర్ణను శనివారం ప్రభాతవార్త అడగ్గా ఆ గ్రామంలో డ్రైనేజీ నిర్మాణ పనులు జరుగుతున్నాయని, ఒక వీధిలో పైప్ లైన్లు పగలడం వల్ల త్రాగు నీటి సమస్య ఏర్పడిందని, ఈ రోజే నా దృష్టికి వచ్చిందని ఆమె అన్నారు. ఆదివారం ఈ సమస్యను పరిష్కారిస్తామని ఆమె అన్నారు.




## కిష్టారంలో కొనసాగుతున్న సింగరేణి మెగా వైద్య శిబిరాలు



సత్తుపల్లి, మార్చి 09, ప్రభాతవార్త:

సత్తుపల్లి జలగం వెంగళరావు, కిష్టారం ఓపెన్‌కాస్టు గనులలో ఉత్పత్తి అవుతున్న బొగ్గును సైలో బంకర్ ద్వారా నిత్యం రైలు వేగన్‌లలో బొగ్గు నింపే సమయంలో దుమ్ము, దూలి విపరీతంగా గ్రామంలోకి చేరి ఇళ్లల్లోకి ప్రవేశించడం వల్ల ప్రజలు వివిధ రకాల వ్యాధులకు గురై మృత్యువాత



పడుతున్నారని, గత కొంత కాలం నుండి కిష్టారంలోని అంబేద్కర్ నగర్ మరియు హరిజన వాడకు చెందిన ప్రజలు తీవ్ర ఆందోళనలు చెందుతున్నారు. సింగరేణి కాలుష్యం ప్రభావం మూలంగా ప్రజలకు ఊపిరితిత్తుల వ్యాధులు మరియు కీళ్ల నొప్పులు, జ్వరాల భారిన పడి నానా అవస్థలు పడుతూ గతంలో మృత్యువాతకు గురైన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ప్రజలు పడుతున్న ఇబ్బందులను వార్త దినపత్రికలో గత రెండు రోజుల నుండి ప్రచురించడం జరుగుతుంది. దీనికి స్పందించిన సింగరేణి యాజమాన్యం కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ వైద్యశాల నుండి ప్రత్యేక వైద్య నిపుణులను పంపించి మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం, షాలెం రాజు ఆదేశాలతో కిష్టారం అంబేద్కర్ నగర్‌లో మెగా మెడికల్ క్యాంపును శుక్రవారం నుండి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్యాంపుకు కొత్తగూడెం ప్రధాన కార్యాలయం ఆస్పత్రి నుండి ఎముకల డాక్టర్ కె.జె సువర్ణ, చెస్ట్ వైద్యురాలు పి. స్రవంతి, పిల్లల వైద్య నిపుణులు బి. అజయ్ మరియు సత్తుపల్లి డిస్పెన్సరీ వైద్యాధికారులు డా. నర్సింహారావు, డా. శిరీషలతో పాటు గంగారం ప్రాథమిక వైద్యాధికారి డా. అవినాష్ వారి బృంధం ఈ మెగా వైద్య శిబిరంలో పాల్గొని మొదటి రోజు 147 మందికి పరీక్షలు చేయగా, రెండవ రోజు శనివారం 180 మంది కి పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను సింగరేణి యాజమాన్యం అందించింది. రెండవ రోజు అంబేద్కర్ నగర్, మరియు హరిజన వాడలో మెగా క్యాంపులు నిర్వహించారు. ఈ మెగా మెడికల్ క్యాంపుకు కిష్టారం ప్రాజెక్టు అధికారి ఎం. నర్సింహారావు, సంక్షేమాధికారులు సందీప్, దేవదాస్‌లు శిబిరానికి కావాల్సిన ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కొత్తగూడెం ఏరియా ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ నరుకుళ్ల అప్పారావు, మాజీ సర్పంచ్ చెట్టుమాల రేణుకా ఈశ్వర్, ఎంపిటిసి పాలకుర్తి సునీత రాజు, గ్రామ ప్రముఖులు కొలపనేని ధనుంజయ్, పత్తిపాటి కృష్ణ, కంచపోగు కోటయ్య,పాలకుర్తి నాగేశ్వరరావు, తానం ఈశ్వర్, పాలకుర్తి రాజేష్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లరావు తదితరులు పాల్గొన్నారు.

## మురళీ రెడ్డికి మాతృ వియోగం

సత్తుపల్లి, మార్చి 09, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్‌పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు డా. మట్టా దయానంద్ స్నేహితులు సత్తుపల్లి పట్టణానికి చెందిన మలిరెడ్డి మురళీ రెడ్డి, మలిరెడ్డి పూర్ణచంద్రారెడ్డిల మాతృమూర్తి మలిరెడ్డి వీర రాఘవమ్మ శనివారం మృతి చెందారు. ఈ సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ వారి స్వగృహానికి వెళ్లి మృతదేహానికి పూల మాలలు వేసి ఆ కుటుంబానికి సానుభూతి తెలియజేశారు.

# పెట్టుబడి సాయం అందేదెన్నడో.?

**రైతులకు ఎన్నికల కోడ్ భయం!!**

**రెండకరాల్లోపు రైతులకు అందిన నిధులు**

**మిగతా వారికి తప్పని నిరీక్షణ**

**అయోమయంలో అన్నదాతలు**

**దమ్మపేట, మార్చి 9 ప్రభాతవార్త:**
ఆరుగాలం కష్టపడి పంటలు సాగు చేసే అన్నదాతలు రైతు బంధు డబ్బులకోసం రైతులకు ఎదురు చూపులు తప్పడం లేదు. ఇప్పటి వరకూ కొందరికి మాత్రమే పెట్టుబడి సాయం అందడం మిగతా వారికి అందక పోవడంతో రైతులు తీవ్ర నిరాశలో ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎన్నికలను ప్రభావితం చేసే అవకాశం ఉన్నందున ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రైతుబంధు పెట్టుబడి సాయం ఆగిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం చేపట్టిన మార్పులలో భాగంగా కొందరికే పెట్టుబడి సాయం రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యాయి. నెలలు గడుస్తున్నా రైతుబంధు సాయం అందక పోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కాగా మరో రెండు మూడు రోజుల్లో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చే అవకాశాలు ఉన్న నేపథ్యంలో రైతులకు ఈ ఆందోళన మరింత ఎక్కువైంది. రైతుల ఖాతాల్లో జమ కావల్సిన నగదు విషయంలో ప్రభుత్వం రోజులు గడుపుతూ నేటికి జమ చేయక పోవడంతో రైతుభరోసా అందేనా అనే



మీమాంసలో రైతులు కొట్టిమిట్టాడుతున్నారు. రైతు ఖాతాల్లో జమ ప్రక్రియ నత్తనడక సాగడంతో రైతులు పెట్టుబడి సాయం కోసం ఎదురు చూస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్మాత్మకంగా ప్రవేశపెట్టిన రైతుబంధు(పంట పెట్టుబడి మద్దతు పథకం) అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎన్నికల కోడ్ వలన ఆగడం జరిగింది. అయితే పెట్టుబడి సాయం ఎన్నికల రిజల్ట్ వచ్చిన వెంటనే రైతుల ఖాతాల్లో జమ అవుతాయని ఎదురు చూసిన రైతులకు ఎదురు చూపులే మిగిలాయి. నేటికి ఆ డబ్బులు జమ కాలేదు. అయితే ఈ రైతు భరోసా పథకంపై ఇప్పటి వరకూ ఎలాంటి విధి విధానాలను రూపొందించలేదు. దీని కారణంగా పాత పద్దతినే రైతులకు డబ్బు జమచేసే ప్రక్రియను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించింది. మరో మూడు రోజుల్లో జమ, మరో నాలుగు రోజుల్లో జమ అనే ప్రకటనలు తప్ప రైతుల ఖాతాల్లో జమ చేసిన దాఖలాలు లేవు. మొదట్లో ఎకరం లోపు భూమి ఉన్న రైతుల ఖాతాల్లో తదనంతరం రెండు, మూడు ఎకరాల్లోపు సాగు చేస్తున్న రైతులకు మాత్రమే రైతుబంధు డబ్బులను జమ చేసినట్లు తెలుస్తోంది. అవికూడా అందరికి పడలేదని కొంత మంది చెబుతున్నారు. పెట్టుబడికి డబ్బులు లేక ప్రైవేట్ వ్యక్తుల దగ్గర అప్పులు చేస్తున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ రైతుబంధు సాయం కోసం ఎదురు చూస్తున్నారు. చాలా మంది రైతులు రైతుబంధు రూపంలో పంట సాయం వస్తుందనే నమ్మకంతో దళారుల వద్ద అప్పులు తీసుకువచ్చి పంటలను సాగు చేసుకుంటున్నారు. ఇప్పటికి రైతుబంధు అందక పోవడంతో తెచ్చిన అప్పులపై వడ్డీ పెరుగుతున్నాయని రైతులు చింతిస్తున్నారు. ఈ క్రమంలో ఆ రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైంది. అయితే ప్రభుత్వం వెంటనే రైతులకు కూడా పంట సాయం ఖాతాలో జమ చేసి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల కోడ్ సమయంలో ఆగిన పెట్టుబడి సాయం నేటి వరకూ అందక పోవడం మరలా మరికొద్ది రోజుల్లో పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చే అవకాశం ఉన్నందున పంట పెట్టుబడి సాయం మరింత జాప్యం అయ్యేటట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టిమిట్టాడుతున్నారు. ప్రభుత్వం చొరవ చూపి మిగతా రైతులకు కూడా పంట పెట్టుబడి సాయం అందేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. కోడ్ కూయక ముందే రైతుల ఖాతాల్లో నగదు జమ చేయాలని పలువురు రైతులు ముక్తకంఠంతో కోరుతున్నారు.



## సీఎం పర్యటన భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి09 ః**
ఈ నెల 11న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మణుగూరుకు వస్తున్న సందర్భంగా భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ పరిశీలించారు. ఆయన శనివారం మణుగూరు ప్రజాదీవెన సభ



ప్రాంగణాన్ని, హెలీప్యాడ్‌ను, పార్కింగ్ ప్రదేశాలను సందర్శించి పరిశీలించి స్థానిక పోలీసు అధికారులకు భద్రతా ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. సీఎం పర్యటన దృష్ట్యా భద్రతా ఏర్పాట్లు పరిష్టంగా ఉండాలన్నారు. బారికేడింగ్‌తో పాటు సభావేదిక స్థలానికి చేరుకునేందుకు ఏర్పాటుచేసిన ఎంట్రన్స్‌ల వద్ద బందోబస్తు పటిష్టంగా ఉండాలన్నారు. వీఐపీ, ప్రెస్ గ్యాలరీలను ప్రత్యేకంగా ఏర్పాటుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి, మణుగూరు, అశ్వాపురం, ఏడూళ్లబయ్యారం సీఐలు సతీష్‌కుమార్, అశోక్‌రెడ్డి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## యంత్ర సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలి

**- మణుగూరు ఏరియాలో పర్యటించిన డైరెక్టర్(ఈఅండ్ఎం) సత్యనారాయణరావు**



**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి09 ః**
యంత్ర సామర్థ్యాన్ని, పనిగంటలను పూర్తిస్థాయిలో వినియోగించుకొని బొగ్గు ఉత్పత్తి, ఓబీ వెలికితీతను వందశాతం సాధించాలని సింగరేణి సంస్థ డైరెక్టర్(ఈఅండ్ఎం) డి.సత్యనారాయణరావు అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియాలో పర్యటించారు. తొలుత ఆయన ఏరియా జీఎం దుర్గం రామచందర్‌తో కలిసి మణుగూరు ఓసీ, పీకేఓసీ-2, పీకేఓసీ-4 గనులను సందర్శించి వ్యూపాయింట్‌ల ద్వారా బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తిలో కీలకపాత్ర పోషించే యంత్రాలను ముందస్తు మరమ్మత్తులు చేయడం ద్వారా వాటి సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవచ్చునన్నారు. దుమ్ముదూళి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు వి.కృష్ణయ్య, కేవీ.రావు, డీవీఎస్ సూర్యనారాయణరాజు, లక్ష్మీపతిగౌడ్, శ్రీనివాసచారి, రాంబాబు, వీరభద్రుడు, రవీందర్, డి.శ్రీనివాస్, షబ్బీరుద్దీన్, సీహెచ్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## ఎంపీ గాయత్రి రవికి జర్నలిస్టుల అభినందనలు

**రాజ్యసభ సభ్యులుగా మరోసారి ఎంపిక కావడం పట్ల హర్షం**

**ఖమ్మం ప్రభాతవార్త:-**
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర రెండవసారి రాజ్యసభ సభ్యునిగా ఎన్నిక కావడం పట్ల తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టియుడబ్ల్యూజే జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేస్తూ ఎంపీ గాయత్రి రవిని అభినందించారు. శనివారం తన నివాసానికి వెళ్లి ఎంపీకి పూలబుకే అందజేసి శాలువాతో సత్కరించారు. టిజేఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి ఆధ్వర్యంలో జర్నలిస్టులు మర్యాద పూర్వకంగా వద్దిరాజు రవిచంద్రను కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీతో మాట్లాడారు. భవిష్యత్తులో ప్రజా ఆకాంక్ష మేరకు రాజకీయంగా మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీను, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి శెట్టి రజినికాంత్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్‌బాబు, మీడియా ఇంచార్జి పేరబోయిన తిరుపతిరావు, జిల్లా ఉపాధ్యక్షులు చక్రవర్తి, సహాయ కార్యదర్శి ఎస్‌కె.జానిపాషా, జిల్లా నాయకులు ముత్యాల కోటేశ్వరరావు, మందుల ఉపేందర్, ప్రెస్‌క్లబ్ కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి జీవన్‌రెడ్డి, వెంకట్ కృష్ణ, నాయకులు సంతోష్, మురళి, నల్లమోతు శ్రీను, ఎం.వెంక టేశ్వర్లు, శేఖర్, తెలుగు ప్రభ శ్రీనివాస్, నాయుడు, రమేష్, పులి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి భారీ విరాళం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**
తాళ్ళూరి చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ మాజీ తానా అధ్యక్షుడు, ప్రముఖ ఎన్నారై భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థి అవ్వ డంతో శనివారం స్థానిక శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు, కళాశాల అభివృద్ధి మాజీ చైర్మన్ అడుసుమల్లి జగదీష్, కమిటీ సభ్యుడు చావా లక్ష్మీనారాయణ, భద్రాద్రి కళా భారతి కో.ఆర్డినేటర్ అల్లం నాగేశ్వరరావు, తాళ్ళూరి ట్రస్ట్ డైరెక్టర్ వల్లూరిపల్లి వంశీలతో కళాశాలను సందర్శించారు. కళాశాలలో తమ కు ఉన్న అనుభూతులు సిబ్బందితో పంచుకుని కళాశాల అభివృద్ధికి కావాల్సిన సౌకర్యాలను కల్పించు టకు తమ వంతు బాధ్యతగా ప్రిన్సిపల్ పీ.హెచ్.కృష్ణవేణి, సిబ్బందితో చర్చించి స్థానిక



శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు నూతన భవన నిర్మాణం కొరకు రూ. 50లక్షలు మంజూరు చేయగా, దానికి అను బంధంగా డా.జయశేఖర్ తాళ్ళూరి ట్రస్ట్ ద్వా రా రూ.50 లక్షల విరాళం ఇస్తామనం ప్రకటిం చారు. ఈ కళాశాల అభివృద్ధిలో భాగం గా నిధులు కేటాయించినందుకు గాను ఎమ్మె ల్యే డా.తెల్లం వెంకట్రావు, తాళ్ళూరి జయ శేఖర్‌ల కు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సి పల్ సీ.హెచ్. కృష్ణవేణి, అధ్యపకులు కృతజ్ఞతలు తెలిపారు.

## వైభవోపేతంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**
బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలోని శివాలయంలో మహాశివరాత్రి సందర్భంగా శివపార్వతుల కళ్యాణాన్ని శుక్రవారం అర్ధరాత్రి 12 గంటలకు అత్యంత వైభవంగా వేద పండితులు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. ఉదయం 9 గంటలకు రుద్రహోమం నిర్వహించారు. భక్తులతో ఆలయ పరిసరాలు



కితకితలాడాయి రాత్రి 7 గంటల నుండి అన్నప్రసాద కార్యక్రమం రాత్రి 9 గంటలకు స్వామివారి కళ్యాణ తంతు ప్రారంభించారు. అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి భక్తిశ్రద్ధలతో కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.